

సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎలా మేలు జరిగిందో... సంస్కరణలతో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని -సూపర్ జీఎస్టీగా మార్చింది. 2047 నాటికల్లా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యాల సాధనకు జీఎస్టీ సంస్కరణలు, సూపర్ సిక్స్ , పీ4 కార్యక్రమాలు శక్తివంతంగా పని చేస్తాయి.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ



మంగళవారం 30.09.2025

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 సంచిక - 165 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00


# ప్రతి చెరువు నిండాలి... భూగర్భ జలాలు పెరగాలి

**• రాష్ట్రాన్ని కరువు రహితం చేయడమే లక్ష్యం • జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశం**



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** మరో నెల రోజులు మాత్రమే వర్షాలు పడే అవకాశం ఉన్నందున ఈలోపుగానే రాష్ట్రంలోని అన్ని చెరువులను రిజర్వాయర్లతో పాటు నింపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లు, జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. అన్ని చెరువులను అనుసంధానిస్తూ ఈ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. భూగర్భ జలాలు పెరగాలి, కరువు అనేది తలెత్తకూడదని... దీనికి జిల్లా కలెక్టర్లే బాధ్యత తీసుకోవాలని సీఎం చెప్పారు. రాయలసీమ వం-కు చూస్తే ఇంకా 9 టీఎంసీల నీటిని చెరువుల్లో నింపాల్సి ఉందన్నారు. ఒక పక్కన కృష్ణా, గోదావరి నుంచి రోజూ వేల క్యూసెక్కుల కొద్దీ వరద జలాలు సముద్రంలో కలుస్తుంటే... మరోవైపు 200 టీఎంసీల నీటిని వినియోగించుకునేందుకు పోరాడాల్సి వస్తోందని... నీటి విలువను గుర్తించి పనిచేయాలన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్లు, జలవనరుల శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గతంలో అన్నాహజారే, రాజేంద్రసింగ్ వంటి వారితో... భూగర్భజలాలు పెంచడానికి, నీటి భద్రతకు ఎన్నో చర్యలు చేపట్టినట్టు ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అన్ని జిల్లాల్లో రిజర్వాయర్లు ఉన్నాయని వాటితో పాటు చిన్నచిన్న చెరువులు నింపడం కూడా ముఖ్యమేనని చెప్పారు. రాష్ట్రంలో 19 లక్షల వరకు వ్యవసాయ పంపుసెట్లు ఉన్నాయని... వాటి ద్వారా లక్షల ఎకరాల్లో సాగు జరుగుతోందని... ఇందుకు భూగర్భ జలాలు పెంచడం తప్పనిసరి అన్నారు.

**గత ఏడాది కన్నా నిండుగా జలాశయాలు :** రాష్ట్రంలో మేజర్, మీడియం రిజర్వాయర్ల సామర్థ్యం 1,106 టీఎంసీలు ఉంటే ప్రస్తుతం 965 టీఎంసీల నీటిని నింపినట్టు... గతేడాది ఇదే సమయానికి 907 టీఎంసీల మేరకు మాత్రమే నీటి నిల్వలు ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. మరో 13 శాతం మేర రిజర్వాయర్లు నింపాల్సి ఉందని వివరించారు. అలాగే రాయలసీమ వరకు చూస్తే

మిగతా 2లో...

## ఎరువుల పంపిణీలో సాంకేతికత

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**రైతులకు ఇబ్బందులు లేకుంగా ఎరువులు పంపిణీచేయాలని ఆదేశం**

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రానున్నరోజుల్లో సాంకేతికతను వినియోగించుకుని ఎరువులు పంపిణీకి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళి తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో సోమవారం వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ భవిష్యత్‌లోఆధార్ అనుసందానం చేసి రైతులకు ఎరువలు పంపిణీ అంశాన్ని సాధ్య సాధ్యాలు పరిశీలించాలని సూచించారు. ఒక్కరైతుకూడా ఇబ్బందులు పడకుండా ఎరువులు పంపిణీ చేయాలని అధికారులకు ఆదేశించారు.గతం కంటే లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. సమగ్ర ప్రణాళికతో ఎరువులు పంపిణీ చేయాలని సూచించారు. ప్రధానంగా నానో ఎరువుల ఆశ్యకత ,వాటి ప్రయోజనాలు రైతులకు ప్రత్యక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ప్రతి ఒక్కరైతు ఈ పంట నమోదు చేసుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు.శాస్త్రవేత్తల సూచనలు పాటించి అవసరమైన మేరకేఎరువులు,పురుగుమందులు వాడే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని

,నానో ఎరువులు పూర్తిగా అందుబాటులో ఉన్నాయని, వాటి ఉపయోగాలు రైతులకు తెలపాలని సూచించారు. డ్రోన్ల ద్వారా పిచికారి చేయడం ద్వారా రైతులుమెరుగైన లాభాలు పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడీ త్రినాధరావు, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు

**రాష్ట్రమంతటా జీఎస్టీ 2.0 సంస్కరణలపై విస్తృత ప్రచారం**

**అక్టోబర్ 19వ తేదీ వరకు వేర్వేరు థీమ్స్‌తో ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణ**

**జిల్లా కేంద్రాల్లో దీపావళి సంబరాలు**

**జీఎస్టీ ఉత్సవ్‌పై కేబినెట్ సబ్ కమిటీతో భేటీలో సీఎం చంద్రబాబు**

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం జీఎస్టీ ప్రయోజనాలను రాష్ట్రంలోని ఇంటింటికీ తీసుకెళ్లేలా కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలను ప్రజలు, వినియోగదారుల్లోకి తీసుకెళ్లేలా విస్తృత ప్రచారం చేసేందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా 65 వేల సమావేశాలు, కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించారు. వచ్చే నెల 19వ తేదీ వరకు వేర్వేరు థీమ్‌లతో ఈ ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేబినెట్ కమిటీకి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు.

మిగతా 2లో...



## పత్తి రైతుకు ప్రభుత్వం చేయూత



**పింజ పొడవు ఆధారంగా రేటు నిర్ణయం**

**స్లాట్ బుకింగ్ విధానంలో ప్రతి అమ్మకాలు**

**ఆశాజనకంగా పత్తి మద్దతు ధర**

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** పొడవు పింజ పత్తికి క్వింటాలుకు 8,110 రూపాయలు, మధ్య పింజ పత్తికి క్వింటాల్ కు 7,710 రూపాయలు మద్దతు ధర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం రైతాంగ సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ వంటి పథకాలను అమలు చేయడమే కాకుండా రైతులకు మద్దతు ధర కల్పించడం పైన కూడా ఫోకస్ చేస్తుంది.

ఈసారి పత్తి రైతులకు 2025- 26 సంవత్సరంలో ఈ సీజన్ కోసం పొడవు పింజ పత్తికి క్వింటాలుకు 8,110 రూపాయలు, మధ్య పింజ పత్తికి క్వింటాల్ కు 7,710రూపాయలు మద్దతు ధరగా నిర్ణయించింది. పత్తి కొనుగోళ్ల తర్వాత ఈ మొత్తం రైతుల బ్యాంకు ఖాతాలలోకి నేరుగా జమ అవుతుందని ఏపీ ప్రభుత్వం పేర్కొంది.

**స్లాట్ బుక్ చేసుకుని సీసీఐకి పత్తి విక్రయాలు :** కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ప్రకటించిన మద్దతు ధరలకు రైతులు తమ పంటను విక్రయించాలి అనుకుంటే 'కాపాస్ కిసాన్ యాప్' ద్వారా ముందస్తుగా నమోదు చేసుకోవాలి.

మిగతా 2లో...

## నకిలీ మస్టర్లకు చెక్..!



**ఉపాధి హామీలో కొత్త నిబంధన తెచ్చిన కేంద్రం**

**అక్టోబర్ 1 నుంచి కొత్త విధానం అమలు**

**రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు కింద రెండు జిల్లాలు ఎంపిక**

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అక్రమాలకు, నకిలీ మస్టర్లకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం నూతన విధానాన్ని ప్రవేశపెట్టింది. అక్టోబర్ 1 నుంచి అమలులోకి రానున్న ఈ విధానం ప్రకారం, పనికి హాజరయ్యే ప్రతి కూలీకి ఈ-కేవైసీ తప్పనిసరి చేయడంతో పాటు, ముఖ ఆధారిత హాజరు (ఫేస్ అటెండెన్స్) నమోదు చేయనున్నారు. ఈ కొత్త నిబంధనలతో బోగస్ హాజరుకు పూర్తిగా చరమగీతం పాడవచ్చని అధికారులు భావిస్తున్నారు.

**ఏమిటీ కొత్త విధానం? :** ఇకపై ఉపాధి పనులకు వచ్చే ప్రతి శ్రామికుడి ఫొటోను రోజుకు రెండుసార్లు ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తారు. వారి జాబ్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేసి, ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేస్తారు. దీనివల్ల అసలైన లబ్ధిదారుడు మాత్రమే పనికి హాజరయ్యేలా, వారి బ్యాంకు ఖాతాకే నేరుగా వేతనం జమ అయ్యేలా చూడవచ్చు. ఒకరి బదులు మరొకరు పనికి రావడం, నకిలీ ఫొటోలు అప్‌లోడ్ చేయడం వంటి మోసాలకు తావుండదని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

**ఏపీలో రెండు జిల్లాల్లో పైలట్ ప్రాజెక్ట్ :** ఈ విధానాన్ని తొలుత ప్రయోగాత్మకంగా ప్రతి రాష్ట్రంలోని రెండు జిల్లాల్లో అమలు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలు, చిత్తూరు జిల్లాలను ఎంపిక చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 70.73 లక్షల జాబ్‌కార్డులు ఉండగా, చాలాచోట్ల కార్డులు ఉన్నవారు పనికి రాకుండా వారి బదులు ఇతరులను పంపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. క్షేత్రస్థాయి సిబ్బందితో కుమ్మక్కై కొందరు ఈ అక్రమాలకు పాల్పడుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఇప్పటికే ఉన్న ఎన్‌ఎంఎంఎస్ యాప్‌ను కూడా కొందరు దుర్వినియోగం చేస్తున్న నేపథ్యంలో, ఈ-కేవైసీ, ముఖ ఆధారిత హాజరు విధానం కచ్చితమైన ఫలితాలనిస్తుందని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## పుత్తూరు ఘటన కలచివేసింది: మంత్రి లోకేశ్ ఎమోషనల్ ట్వీట్

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** తిరుపతి జిల్లా పుత్తూరులో ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీ హాస్టల్‌లో విద్యార్థిని తోటి విద్యార్థులను చితకబాదిన విషయం తెలిసిందే. అయితే ఈ ఘటనపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. కాలేజీలో ర్యాగింగ్ ఘటన ప్రభుత్వం దృష్టికి వచ్చిందని తెలిపారు. జూనియర్ విద్యార్థిపై సీనియర్ విద్యార్థుల అమానుష ప్రవర్తన కలచివేసిందన్నారు. సదరు విద్యార్థులపై యాజమాన్యం ఇప్పటికే చర్యలు తీసుకుందని స్పష్టం చేశారు. ఇక ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు. కళాశాలల్లో ర్యాగింగ్ పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని చెప్పారు. విద్యార్థులు ర్యాగింగ్‌ను విడనాడి స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించుకోవాలని మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేస్తున్నానని వెల్లడించారు..



## అమరావతిలో బ్యాంకులకు శంకుస్థాపన

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** అమరావతిలో కూటమి ప్రభుత్వం త్వరలో భారీ కార్యక్రమాన్ని నిర్వహించబోతోంది. దీనికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ హాజరుకానున్నారు. ఒకేరోజు.. ఒకేసారి 12 బ్యాంకుల రాష్ట్ర ప్రధాన కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపన చేయబోతున్నారు. దీనివల్ల రాజధానిలో ఆర్థిక కార్యకలాపాలు వేగం పుంజుకుంటాయని భావిస్తున్నారు. అమరావతికి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు ఒక్కొక్కటి వస్తున్నాయి. ఇటీవలే బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రికి భూమిపూజ చేశారు. వరుణ్ గ్రూప్ ఆధ్వర్యంలో స్టార్

మిగతా 2లో...




## నవంబర్ 1 నుండి విద్యుత్ చార్జీల తగ్గింపు

**• ట్రూ అప్ కాదు ఇక కొత్తగా ట్రూ డౌన్**

**• విద్యుత్ ఛార్జీల తగ్గింపుతో తాడేపల్లికి షాక్: మంత్రి డోలా**

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** విద్యుత్ ఛార్జీల తగ్గింపుతో తాడేపల్లికి షాక్ తగిలిందని సామాజిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి వ్యాఖ్యానించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. గత పాలకులు విద్యుత్ వ్యవస్థను పూర్తిగా దెబ్బతీశారని మంత్రి విమర్శించారు. పీపీఏలను రద్దు చేసి, కమిషన్ల కోసం అక్రమాలు చేసినట్లు ఆరోపించారు. హిందూజా వంటి సంస్థలకు ప్రయోజనం కలిగించేలా ఒప్పందాలు కుదుర్చారని, ట్రాన్స్‌ఫార్మర్లు, మీటర్లు, పరికరాలపై అధిక ధరలు విధించడంతో విద్యుత్ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని తెలిపారు.



ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో విద్యుత్ రంగాన్ని పటిష్ఠం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని డోలా అన్నారు. అసెంబ్లీలో ఇచ్చిన హామీ ప్రకారం ఛార్జీలను పెంచకుండా తగ్గించేందుకు చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. ఆ మాటకు కట్టుబడి యూనిట్‌కు 13 పైసల మేర విద్యుత్ చార్జీ తగ్గింపును నవంబర్ 1 నుండి అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఇప్పటివరకు ప్రజలు ట్రూ అప్ అనే పదం విన్నారని, ఇప్పుడు కొత్తగా ట్రూ డౌన్ అనే పదాన్ని పరిచయం చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు, నాసిరకం బొగ్గు సరఫరా, అధిక రేట్లతో విద్యుత్ కొనుగోలు చేయడం వల్ల భారీ ఆర్థిక నష్టాలు చవిచూసినట్లు వివరించారు. హిందూజాకు 1400 కోట్లు లబ్ధి చేకూర్చడమే కాకుండా, అధిక వడ్డీ రేట్లతో విద్యుత్ కొనుగోలు చేసి 10,892 కోట్ల నష్టం కలిగించారని గుర్తు చేశారు. అమెరికా కోర్టులో లంచాల కేసులు కూడా ఎదుర్కొన్న తీరు ఈరోజు సంక్షోభానికి మూలమని డోలా ఆరోపించారు.

ప్రస్తుత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీలతో పాటు బార్బర్ సెలూన్లు, చేనేత వర్కింగ్ షెడ్లు, ఆక్వా రైతులకు సబ్సిడీతో విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు.

మిగతా 2లో...

## డ్వాక్రా మహిళలకు ఆర్థిక భరోసా



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** ఏపీ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం, మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడం కోసం అనేక పథకాలను అమలు చేస్తుంది. అంతేకాదు మహిళలకు కుటుంబ ఆర్థిక వ్యవహారాలలో కీలక భూమిక పోషించేలా మద్దతునిస్తుంది. ముఖ్యంగా డ్వాక్రా గ్రూపులలో ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకారం అందిస్తున్న ఏపీ ప్రభుత్వం, డ్వాక్రా మహిళల ఆర్థిక లావాదేవీలలో పారదర్శకతను పెంపొందించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఒక యాప్ ను అందుబాటులోకి తెచ్చింది.

**డ్వాక్రా మహిళలకు శుభవార్త :** మన డబ్బులు మన లెక్కలు అనే నూతన ఏఐ ఆధారిత యాప్ ను ఆవిష్కరించిన ఏపీ సర్కార్ ఈ యాప్ ద్వారా నిధుల నిర్వహణను మరింత సులభతరం చేయడానికి, ఆర్థిక అక్రమాలను అరికట్టడానికి రూపొందించింది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 260 ప్రాంతాలలో పైలెట్ ప్రాజెక్టుగా ఈ యాప్ ను వాడుతున్నారు. డిసెంబర్ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 83 లక్షల మంది డ్వాక్రా మహిళలకు నూతన యాప్ ను అందుబాటులోకి తీసుకొస్తారు.

మిగతా 2లో...

# ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు

(మొదటి పేజీ తరువాయి)

దీనిపై అధికారులు మాట్లాడుతూ... ఇప్పటికే 'ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు' థీమ్‌తో నిత్యవసరాలు, ఔషధాలు, స్టేషనరీ, వస్త్రాలు, క్రీడా వస్తువులు, రవాణా, మహిళలు, చిన్నారులకు సంబంధించిన వస్తులపై పన్నులు తగ్గిన అంశాన్ని విస్తృతంగా ప్రచారం నిర్వహించామని, క్షేత్రస్థాయిలో వీటిపై అవగాహన కల్పించామన్నారు.



**థీమ్‌ల వారీగా విస్తృత ప్రచారం:** అన్ని వర్గాలకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు తెలిసేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టింది. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 19వ తేదీ వరకు వ్యవసాయం, ఎంఎస్ఎంఈలు, చేనేత ఉత్పత్తులు, ఆక్వా, విద్యారంగం, బీమా, ఎలక్ట్రానిక్స్, ఈ కామర్స్, భవన నిర్మాణ రంగం, టూరిజం, ఆతిథ్య రంగం, రవాణా, లాజిస్టిక్స్, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్, ఆటో మొబైల్స్, తదితర అంశాలపై రంగాల వారీగా ఆయా శాఖలు ప్రచారం చేపట్టాలని సీఎం సూచించారు. రైతులకు అవగాహన కల్పించేలా ట్రాక్టర్ ర్యాలీలు, యంత్రాల ప్రదర్శన చేపట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఆప్కో, లేపాక్షి, ఒక జిల్లా-ఒక ఉత్పత్తి పేరిట మేళాలు, ఎంఎస్ఎంఈ యూనిట్లలో తయారయ్యే ఉత్పత్తులు, దానికి సంబంధించిన పన్నుల తగ్గింపుపై ప్రచారం నిర్వహించేలా చూడాలన్నారు. సెలూన్లు, యోగా సెంటర్లు, జిమ్‌లలో జీఎస్టీల తగ్గింపు వల్ల ధరలు ఎంత వ్యత్యాసం వచ్చిందో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**విద్యార్థుల్లోనూ అవగాహన పెంచేలా కార్యక్రమాలు :** జీఎస్టీ తగ్గింపుతో స్టేషనరీ ఉత్పత్తులపైనా ధరలు గణనీయంగా తగ్గిన అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. వీటిపై అవగాహన కల్పించేలా విద్యార్థులకు వ్యాస రచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని 7 వేల ఉన్నత పాఠశాలలు, 4 వేల జూనియర్ కాలేజీల్లో ఈ ప్రచారం నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. అలాగే జీవిత బీమా, ఆరోగ్య బీమాలకు సంబంధించి జీరో జీఎస్టీ విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులకు సంబంధించి ధరలపై అవగాహన కల్పించేందుకు ఉత్పత్తిదారులు, డీలర్లతో జిల్లా, నియోజకవర్గ, మండలాల వారీగా 850కి పైగా చోట్ల కార్యక్రమాలు చేపట్టాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఇ-కామర్స్ రంగానికి సంబంధించి గిగ్ వర్కర్లలో ద్విచక్ర ర్యాలీలు, స్వదేశీ ఉత్పత్తులపై ఎగ్జిబిషన్లు నిర్వహించనున్నారు. భవన నిర్మాణ రంగం, ఆతిథ్య రంగం, రవాణా, లాజిస్టిక్స్ పైనా జిల్లా, నియోజకవర్గాల్లో ఎగ్జిబిషన్లు, ర్యాలీలు చేపట్టేలా ప్రణాళిక చేపట్టారు. ఆటబొమ్మలు, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి, ఆటో మొబైల్స్ ధరలకు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించేలా 200పైగా కార్యక్రమాలు చేపట్టనున్నారు.

**జిల్లా స్థాయిలో దీపావళి సంబరాలు :** జీఎస్టీ 2.0 వల్ల కలుగుతున్న లబ్ధిపై ప్రజలకు వివరించేలా వినూత్న రీతిలో కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది. అక్టోబర్ 18వ తేదీతో క్షేత్ర స్థాయిలో ప్రచారాన్ని ముగించి 19వ తేదీన జిల్లా కేంద్రాల్లో షాపింగ్ ఫెస్టివల్, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. అదే రోజున జిల్లా కేంద్రాల్లో దీపావళి సంబరాలు జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. వచ్చే 19వ తేదీ వరకు రేడియో, టీవీ, మీడియా, సోషల్ మీడియా, పత్రికా, సినిమా థియేటర్ల వంటి ప్రసార, ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం నిర్వహించాలని సీఎం సూచించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల వద్ద కూడా జీఎస్టీ 2.0 ఫలాలు తెలిసేలా హోర్డింగులు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎస్ విజయానంద్, అధికారులు పాల్గొన్నారు.

## నవంబర్ 1 నుండి విద్యుత్ చార్జీల తగ్గింపు



(మొదటి పేజీ తరువాయి)

ఆక్వా రంగానికి యూనిట్‌ను కేవలం రూపాయి 50 పైసలకే అందిస్తున్నామని వివరించారు. షార్ట్ టర్మ్ పవర్ కొనుగోళ్లు 17 శాతం నుండి 6.8 శాతానికి తగ్గించామని చెప్పారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కౌన్సిల్ సమావేశంలో ఈ తగ్గింపు ప్రకటన చేయాలనుకున్నా, ప్రతిపక్షం కాఫీ, టీ గోలలతో అవరోధం సృష్టించిందని మంత్రి విమర్శించారు. "ప్రజా సమస్యల కంటే కాఫీ, టీ పట్ల ప్రతిపక్షం ఎక్కువ శ్రద్ధ చూపింది. అయినప్పటికీ మేము ఇచ్చిన హామీ ప్రకారం చార్జీ తగ్గింపును అమలు చేస్తాం. భవిష్యత్తులో ఇంకా తగ్గింపులకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

## డ్వాక్రా మహిళలకు ఆర్థిక భరోసా



(మొదటి పేజీ తరువాయి)

**డ్వాక్రా మహిళలకు కొత్త యాప్ :** ఈ కొత్త యాప్ ద్వారా డ్వాక్రా మహిళలు తమ బ్యాంకుఖాతా వివరాలను నేరుగా ఫోన్లో చెక్ చేసుకోవచ్చు. ఒక క్లిక్ తోనే ఖాతా స్టేట్మెంట్ వివరాలు కూడా వీరికి అందుబాటులోకి వస్తాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో పనిచేసే ఈ యాప్ మనకు ఏం వివరాలు కావాలో మౌఖిక ఆదేశాలు ఇస్తే అది సమాచారాన్ని అందిస్తుంది. బ్యాంకు పనుల గురించి అవగాహన లేని మహిళలు, నిరక్షరాస్యులు కూడా ఈ యాప్ వాడొచ్చు.

**ఈ ఒక్క యాప్ తో అన్ని లెక్కలు:** ప్రతినెల ఎంత డబ్బులు చెల్లిస్తున్నాం? పొదుపులో ఏమైనా తేడాలు ఉన్నాయా? వంటి వివరాలను ఇంట్లో కూర్చునే చూసుకోవచ్చు. వీటి పైన అనుమానం ఉంటే ఫిర్యాదు కూడా చేయవచ్చు. ఈ ఫిర్యాదులను రాష్ట్రస్థాయిలో పర్యవేక్షిస్తూ వారం రోజుల్లోనే వాటిని పరిష్కరించే లాగా చర్యలు తీసుకుంటారు. ఇక ఈ యాప్ ని వినియోగించడానికి మహిళలకు ప్రత్యేక శిక్షణ కూడా ఇస్తారు.

**నిధులు గోల్మాల్ అరికట్టేందుకు చర్యలు :** రాష్ట్రంలో డ్వాక్రా మహిళలు ప్రతి సంవత్సరం బ్యాంకు లింకేజీ ద్వారా 40 వేల కోట్ల రూపాయలు పొదుపు ద్వారా మరో 20 వేల కోట్ల రూపాయలను ట్రాన్సాక్షన్ చేస్తున్నారు. అలాగే 40వేల కోట్ల వరకు తిరిగి రుణాలను కూడా చెల్లిస్తున్నారు. ఇంత భారీమొత్తంలో లావాదేవీలు జరుగుతున్నా అప్పుడప్పుడు నిధులు గోల్మాల్ వంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. అందుకే ఈ సమస్యలను అధిగమించడం కోసం ప్రభుత్వం ఈ యాప్ ను తీసుకువచ్చింది.

**యాప్ లో సభ్యుల అన్ని వివరాలు, డబ్బుల లెక్కలు :** ఈ యాప్ ద్వారా డ్వాక్రా గ్రూపు సంఘం పేరు, సభ్యుల ఐడి, సభ్యుల సంఖ్య ఇటువంటి ప్రాథమిక వివరాలతో పాటు వ్యక్తిగత వివరాలు కూడా నమోదుచేసి, వారికి సంబంధించిన పొదుపు, రుణాలు, కట్టిన మొత్తం ఇలా ప్రతీది తేదీలతో సహా అందుబాటులో ఉంటుంది. ప్రతిదీ పారదర్శకంగా ఈ యాప్ లో కనిపించడం వల్ల డ్వాక్రా గ్రూపుల నిర్వహణ సులభతరం అవుతుందని ప్రభుత్వం భావిస్తుంది.

**సంఘ సభ్యులలో జవాబుదారీతనం పెంచే యత్నం :** యాప్ ద్వారా అన్ని విషయాలు పారదర్శకంగా తెలియడం వల్ల సంఘ సభ్యులలో కూడా జవాబుదారీతనం పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తుంది. ప్రస్తుతం కొన్ని జిల్లాలలో మాత్రమే పైలెట్ ప్రాజెక్టుగా కొనసాగుతున్న ఈ యాప్ ద్వారా అన్ని జిల్లాలలో డ్వాక్రా గ్రూప్ మహిళలకు అందుబాటులోకి రానుంది.

## అమరావతిలో బ్యాంకులకు శంకుస్థాపన




(మొదటి పేజీ తరువాయి)

హోటల్, కన్వెన్షన్ సెంటర్‌కు కూడా శంకుస్థాపన జరిగింది.

**లక్ష చ.గజాల్లో స్టేట్ బ్యాంకు కార్యాలయం :** రాష్ట్రం విడిపోయిన తర్వాత.. ఏపీకి సంబంధించి కార్యకలాపాల కోసం బ్యాంకులకు ప్రత్యేక ప్రాంగణాలు లేకుండా పోయాయి. ఇవి విజయవాడలోని ప్రాంతీయ కార్యాలయాల్లోనే పని చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉద్దండరాయునిపాలెం సమీపంలోని ఎన్10 రోడ్డు వద్ద గత తెదేపా ప్రభుత్వం వివిధ బ్యాంకులకు స్థలాలను కేటాయించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 3 ఎకరాలు, ఆప్కాబ్‌కు 2 ఎకరాలు, కెనరా బ్యాంకు, యూబీఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ బ్యాంకు తదితర వాటికి 25 సెంట్లు చొప్పున ఒకేచోట ఇచ్చారు. ప్రధాన కార్యాలయాన్నీ 14 అంతస్తులు, లక్ష చదరపు గజాల విస్తీర్ణంతో నిర్మించనున్నారు. వీటి కార్యకలాపాలు విజయవాడ నుంచి అమరావతికి మారితే అభివృద్ధి వేగం పుంజుకునే అవకాశం ఉంది. ఈ భూములను ప్రస్తుతం శుభ్రం చేసి, కంచెలు వేశారు. శంకుస్థాపన, అనంతరం నిర్మాణ పనులు ప్రారంభించేందుకు బ్యాంకర్లు సన్నాహాలు చేస్తున్నారు. స్టేట్ బ్యాంకుకు కేటాయించిన స్థలంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు. సభా వేదికపై నుంచే అన్ని బ్యాంకుల భవనాల నిర్మాణాలకూ ఒకేసారి శంకుస్థాపన చేస్తారు. దీనికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఆర్బీఐ గవర్నర్, ఆయా బ్యాంకుల ఉన్నతాధికారులు హాజరుకానున్నారు.

**అమరావతికి ప్రగతి బాట:** అమరావతిలో సంస్థలు తమ కార్యకలాపాలు ప్రారంభిస్తే.. ఇప్పుడిప్పుడే గత ప్రభుత్వ విధ్వంసం నుంచి కోలుకుంటున్న రాజధానికి మేలు కలుగుతుంది. ఆయా సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల రాకతో ఆవాసాలు పెరుగుతాయి. ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కూడా మెరుగవుతాయి.

## ప్రతి చెరువు నిండాలి... భూగర్భ జలాలు పెరగాలి

(మొదటి పేజీ తరువాయి)

మేజర్ రిజర్వాయర్లు 17 శాతం, మీడియం రిజర్వాయర్లు 22 శాతం నిండాల్సి ఉందన్నారు. ఈ సమీక్షకు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ పెన్షనర్ల ఆరోగ్య కార్డు సమస్యలు - పెరుగుతున్న అసంతృప్తి

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పదవీ విరమణ చేసిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ అనేది ప్రధాన జీవనాధారం. వయసు పెరిగేకొద్దీ పెన్షనర్లు ఆరోగ్య సమస్యలను అధికంగా ఎదుర్కోవడం సహజం. అలాంటి సమయంలో తక్కువ ఖర్చుతో, సులభంగా వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) ఒక ప్రధానమైన సహాయమార్గంగా నిలవాల్సి ఉంది. కానీ వాస్తవం ఏమిటంటే, ప్రస్తుతం ఈ పథకం అమలు లోపభూయిష్టంగా మారి, పెన్షనర్లు గణనీయమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ, తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



**ఆరోగ్య కార్డు జారీ సమస్యలు :** పెన్షనర్లు ఎదుర్కొంటున్న మొదటి పెద్ద ఇబ్బంది ఆరోగ్య కార్డులు పొందడంలోనే కనిపిస్తోంది. దరఖాస్తులు సమర్పించినప్పటికీ సాంకేతిక కారణాల వల్ల నెలల తరబడి కార్డులు అందడం లేదు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వృద్ధాప్యంలో ఉన్న వారు వివిధ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి రావడం మానసిక, శారీరక భారాన్ని పెంచుతోంది. దీనివల్ల అవసరమైన సేవలు సమయానికి అందక, పెన్షనర్లు నిరాశలో జీవిస్తున్నారు.

**ఆసుపత్రుల్లో అనుమతి సమస్యలు :** ఎంపానెల్డ్ ఆసుపత్రులు పెన్షనర్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అవసరమైన వైద్య చికిత్స కోసం అనుమతి విధానం చాలా నెమ్మదిగా ఉండడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో చికిత్స దాదాపు అసాధ్యంగా మారుతోంది. చాలా సందర్భాల్లో పెన్షనర్లు తమవంతు ఖర్చు చేసి చికిత్స పొందుతున్నారు. తర్వాత రీయింబర్స్‌మెంట్ కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సి రావడంతో వారు ఆర్థికంగా మరింత ఇబ్బందులు పడుతున్నారు. అంటే, ఆరోగ్య కార్డు ఉండి కూడా అనుకున్న ప్రయోజనం లభించడం లేదు.

**చికిత్స పరిమితులు :** ఈహెచ్ఎస్ పరిధిలో చికిత్సలు పరిమితంగానే ఉన్నాయి. హృద్రోగం, మూత్రపిండ వ్యాధులు, క్యాన్సర్, న్యూరాలజీ, ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలు వంటి పెద్ద వ్యాధులకు కావలసిన పూర్తి స్థాయి చికిత్సలు ఈ పథకం కవర్ చేయడం లేదు. ఆధునిక మందులు లేదా కొత్త తరహా వైద్య పద్ధతులు అందుబాటులో ఉండకపోవడం వల్ల పెన్షనర్లు స్వయంగా ఖర్చు చేయక తప్పని పరిస్థితి నెలకొంది. దీని కారణంగా వారి పొదుపు మొత్తాన్ని పూర్తిగా వైద్య ఖర్చులపైనే వెచ్చించాల్సి వస్తోంది.

తాజా సాంకేతిక చికిత్సల లోటు

ఇప్పటికే వైద్యరంగంలో అనేక కొత్త సాంకేతిక **పద్ధతులు ఉత్పత్తి అయ్యాయి:**

రోబోటిక్ సర్జరీ, లాపరోస్కోపిక్ &లేజర్ చికిత్సలు

స్టెమ్ సెల్ థెరపీ, ఆధునిక ఇమేజింగ్ & డయాగ్నస్టిక్ టెక్నాలజీలు, టెలిమెడిసిన్ సేవలు

కాని ఈ కొత్త సాంకేతిక పద్ధతులు పెన్షనర్ల పథకంలో కవర్ కావడం లేదు. ఫలితంగా వారంతా ఇవి పొందేందుకు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోంది. అంతే కాకుండా లక్షల రూపాయల ఖర్చు మోయాల్సి వస్తుండటంతో వృద్ధాప్యంలో వారి జీవన ప్రమాణాలు దిగజారుతున్నాయి.

**ఆరోగ్య బీమా కార్డు అవసరం :** ఈ పరిస్థితుల్లో పెన్షనర్ల ప్రధాన డిమాండ్ ఏమిటంటే ఆరోగ్య కార్డు స్థానంలో ఆరోగ్య బీమా కార్డు ఇవ్వాలని. ప్రతి పెన్షనర్ కుటుంబానికి కనీసం 75 లక్షల బీమా కవర్ కలిగిన ఆరోగ్య కార్డు జారీ చేస్తేనే వారు గణనీయమైన భద్రతను పొందగలరు. ఈ బీమా కార్డు ద్వారా ఏ ఐదేనా ఎంపానెల్డ్ ఆసుపత్రిలో నగదు రహిత చికిత్స (క్యాష్ లెస్ ట్రీట్మెంట్) సదుపాయం కలగాలి. అలాగే ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు అందిస్తున్నట్టు అన్ని రకాల వ్యాధులు, అన్ని రకాల ఆధునిక చికిత్సా విధానాలు దీనిలో ఉండాలి. అప్పుడు మాత్రమే పెన్షనర్లకు ఈ పథకం వాస్తవ ప్రయోజనం అందుతుంది.

**ఆర్థిక భారాలు :** పెన్షన్ మాత్రమే జీవనాధారం అయిన వృద్ధులకు అదనపు వైద్య ఖర్చులు భరించడం చాలా దుర్భరంగా మారింది. ఆరోగ్య కార్డు ఉన్నా ఉపయోగం లేక ప్రైవేటుగా డబ్బులు ఖర్చు చేయాల్సి రావడం వారి జీవితంలో పెద్ద ఆర్థిక సమస్యగా మారింది. కనీసం 75 లక్షల బీమా కవర్ అమల్లోకి వస్తే పెన్షనర్లకు తగినంత భరోసా కలుగుతుంది.

**పెన్షనర్ల అసంతృప్తి :** ఆరోగ్య భద్రత లేకపోవడంతో పెన్షనర్లు నిరాశలో మునిగిపోతున్నారు. తమ జీవితంలోని ఉత్తమ సంవత్సరాలు ప్రభుత్వం సేవలో గడిపిన ఈ వృద్ధులు వృద్ధాప్యంలో ఇబ్బందులు ఎదుర్కోవడం నిజంగా ఆందోళన కలిగిస్తోంది. వివిధ పెన్షనర్ సంఘాలు, ఫెడరేషన్లు పదేపదే ఈ సమస్యపై గొంతు వినిపిస్తున్నా, ఇప్పటికీ సత్వర పరిష్కారం కనిపించడం లేదు.

**తక్షణ పరిష్కార మార్గాలు :** ఆరోగ్య కార్డు స్థానంలో కనీసం 75 లక్షల ఆరోగ్య బీమా కార్డు మంజూరు చేయాలి.

ఆసుపత్రుల్లో అనుమతి విధానాన్ని తక్షణం పూర్తిచేసే వ్యవస్థను ప్రవేశపెట్టాలి.

కొత్త సాంకేతిక చికిత్సలను (Robotic Surgery, Laser, Stem Cell ) పెన్షనర్లకు అందుబాటులోకి తేవాలి.

రీయింబర్స్‌మెంట్ పద్ధతి పూర్తిగా రద్దు చేసి నగదు రహిత చికిత్స విధానాన్ని అమలు చేయాలి.

ప్రత్యేకంగా పెన్షనర్ల కోసం వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలి.

పెన్షనర్ల ఆరోగ్య భద్రత కేవలం ఒక పథకం ప్రయోజనం కాదు, అది మౌలిక హక్కు. ప్రభుత్వానికి జీవితకాలం సేవ చేసిన ప్రజా వేతనదారులు వృద్ధాప్యంలో ఇబ్బందులు పడకుండా ఉండటం సమాజపు బాధ్యత. ప్రభుత్వం తక్షణమే పెన్షనర్లకు భరోసా కలిగించేందుకు ఉన్నత స్థాయి బీమా కార్డు అమలు చేసి, ఆధునిక వైద్య పద్ధతులను అందుబాటులోకి తేవాలి. అప్పుడు మాత్రమే పెన్షనర్లు గౌరవప్రదమైన, భద్రత కలిగిన జీవితం గడపగలరు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీకి నిధులు విడుదల

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీర్ భరోసా పెన్షన్ పథకం కింద అక్టోబర్ ఒకటవ తేదీన 63,50,765 మంది లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేసేందుకు రూ. 2,745.05 కోట్లు గ్రామ, వార్డు సచివాలయాలకు విడుదల చేసిందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. కొత్తగా మంజూరైన 10,578 మంది స్పౌజ్ పెన్షన్ లబ్ధిదారులకు అక్టోబర్ 1న పెన్షన్ పంపిణీ చేయడానికి రూ. 4.23 కోట్లు కూడా విడుదలచేశామని మంత్రి చెప్పారు. బుధవారం జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం దత్తి గ్రామంలో ముఖ్యమంత్రి సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని మంత్రి తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత మొదటిసారిగా విజయనగరం జిల్లాలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గజపతినగరం నియోజకవర్గంలో పేదల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి పాల్గొనడం ఆనందించదగ్గ విషయమన్నారు.



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన ప్రారంభమైన తర్వాత పెన్షన్ల ద్వారా 45 వేల కోట్ల రూపాయలు లబ్ధిదారులకు అందించామని మంత్రి తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి పింఛన్ల కోసం రూ. 32,143 కోట్లు బడ్జెట్ కేటాయించగా, ఇందులో ఏప్రిల్ నుంచి అక్టోబర్ 2025 వరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ల పంపిణీకి రూ. 19,111.85 కోట్లు విడుదలయ్యాయని తెలిపారు. దేశంలో మరే రాష్ట్ర ప్రభుత్వం కూడా పెన్షన్ కోసం ఏడాదిలో రూ. 10,000 కోట్లకు మించి కేటాయించడం లేదని తెలియజేశారు. పెన్షన్ పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా ఉండేలా, లబ్ధిదారుల ఇంటి వద్దే పెన్షన్ అందించడం తోపాటు వారి జియో-కోఆర్డినేట్స్‌ను కూడా నమోదు చేస్తున్నామని అన్నారు.

గౌరవ ముఖ్యమంత్రి నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉందని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు వంటి నిరుపేద, నిస్సహాయ వర్గాల కష్టాలను తొలగించడానికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని ఒక ముఖ్యమైన సంక్షేమ పథకంగా అమలు చేస్తోందని అన్నారు. దేశంలో సామాజిక భద్రతా పెన్షన్ కోసం అత్యధిక మొత్తాన్ని ఖర్చు చేస్తున్నది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమేనని మంత్రి శ్రీనివాస్ తెలియజేశారు.

## కరపత్రాలను ఆవిష్కరించిన కలెక్టర్

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** సోమవారం రాత్రి కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తో కలిసి గ్రామ వార్డు సచివాలయాల ద్వారా ఇంటింటికీ పంపిణీ కోసం జీఎస్టి 2.0 సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై ప్రజలకు అవగాహన కోసం రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు చెన్నయ్య, జిల్లా ప్రజా పరిషత్ డిప్యూటీ సీఈవో కృష్ణ, డి ఆర్ డి ఎ పిడి విజయలక్ష్మి, గ్రామ వార్డు సచివాలయ జిల్లా కోఆర్డినేటర్ మోహన్ పాల్గొన్నారు.



## పత్తి రైతుకు ప్రభుత్వం చేయూత



(మొదటి పేజీ తరువాయి)

యాప్ లో స్లాట్ బుకింగ్ సదుపాయం ఉండటంతో, రైతులు తమకు అనుకూలమైన స్లాట్ బుక్ చేసుకుని సులభంగా పంటలను అమ్ముకోవచ్చు. ఈ సంవత్సరం రాష్ట్రంలో సుమారు 4.02 లక్షల హెక్టార్లలో పత్తి సాగు చేశారు.

**సీసీఐ ద్వారా పత్తి అమ్మాలంటే నమోదు తప్పనిసరి :** పత్తి సాగు ద్వారా 7.12లక్షల టన్నుల పత్తి దిగుబడి వస్తుందని అధికారుల అంచనా. ఈ పత్తిని స్టోర్ చేసుకోవడానికి రైతులకోసం మార్కెట్ యార్డులు, జిన్నింగ్ మిల్లులలో అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించారు అధికారులు. అయితే పత్తికి కేంద్రం ప్రకటించిన మద్దతు ధర పొందాలంటే రైతులు రైతు సేవా కేంద్రాలలో నమోదు చేసుకోవాలి. పంట అమ్మకాల కోసం ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ తప్పనిసరిగా ఇచ్చి నమోదు చేసుకోవాలి.

**నేరుగా రైతుల ఖాతాలలోకే డబ్బులు :** ఇక పత్తి పంట సాగు చేస్తున్న రైతులను గ్రామ వ్యవసాయ సహాయకులు ఆధార్ ఆధారిత ఈ పంట డేటా ద్వారా గుర్తిస్తారు. ఎవరైతే సిసిఐ ద్వారా అమ్ముకోవడానికి నమోదు చేసుకుంటారో వారికి బీమా సదుపాయం కూడా అందుబాటులోకి వస్తుంది. cci పత్తిని కొనుగోలు చేసిన తర్వాత రైతుల బ్యాంకు ఖాతాలోకి డబ్బులను చెల్లింపు చేస్తుంది. రవాణా వివరాలను యాప్లో నమోదు చేస్తే రవాణా దారులకు డబ్బులు నేరుగా బదిలీ చేస్తుంది.

**రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా ప్రత్యేకంగా కమిటీలు :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పత్తిని కొనుగోలు చేయడానికి వారికి గిట్టుబాటు ధర కల్పించడానికి సీసీఐ ద్వారా కలుగుతున్న ఈ వెసులుబాటును రైతులకు అందించడానికి జిల్లా అధికార యంత్రాంగం పనిచేస్తుంది. జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కమిటీలు ఏర్పాటు చేసి పత్తి కొనుగోలుకు రైతులకు కావలసిన సహాయ సహకారాలను అందిస్తుంది.


## జి.ఎస్.టి ప్రయోజనాలపై ఇంటింటా ప్రచారం

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** జి.ఎస్.టి ప్రయోజనాలు ఇంటింటా తెలియజేయాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ సంబంధిత శాఖలను ఆదేశించారు. "సూపర్ జి.ఎస్.టి సూపర్ సేవింగ్స్" పై సోమవారం సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో 7.20 లక్షల కుటుంబాలకు కూడా జి.ఎస్.టి ప్రయోజనాలు తెలియాలన్నారు. ఇందులో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు ఇందులో విస్తృతంగా పాల్గొనాలని ఆయన చెప్పారు. చేపట్టిన కార్యక్రమాల ఫోటోలు, వీడియోలు సంబంధిత పోర్టల్లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. సూపర్ జి.ఎస్.టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో జిల్లా ఆదర్శంగా నిలవాలని అన్నారు. సంబంధిత కరపత్రాలు పంపిణీ చేయాలని తద్వారా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. వ్యవసాయం, ఉద్యానవనాలు, పరిశ్రమలు, తూనికలు - కొలతలు, ఆహార తనిఖీ, విద్యా శాఖ, తదితర అన్ని శాఖలు తమ శాఖల వారిగా ఆయా వస్తువులపై తగ్గిన ధరలు ప్రజలకు తెలియజేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ టెలి కాన్ఫరెన్స్ లో గుంటూరు నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వర రావు, జి.ఎస్.టి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తీసుకోవాలి

**కాకుమాను, (జర్నలిస్ట్ ఫైల్):** చిన్నారులు, బాలింతలు, గర్భిణీ లు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ లు వెంకాయమ్మ, ప్రేమలత లు తెలిపారు. పోషణ మాసోత్సవలు కార్యక్రమం లో భాగంగా ఐసీడీఎస్ కాకుమాను మండలం కాకుమాను సెక్టార్ పరిదిలో అప్పాపురం గ్రామంలో సెక్టార్ సూపర్ వైజర్ వెంకాయమ్మ ఆధ్వర్యంలో, పాంద్రపాడు సెక్టార్ పరిధిలోని వల్లూరు గ్రామంలో సెక్టార్ సూపర్ వైజర్ ప్రేమలత ల అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గర్భిణీ లు, బాలింతలు తక్కువ ఖర్చుతో ఇంటివద్దనే పౌష్టికాహారం తయారు చేసుకునే విధానాలు గూర్చి వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న ఆహార పదార్థాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మెగా డీఎస్సీలో బిసి స్టడీ సర్కిల్ ద్వారా ఉద్యోగాలు...



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్టు ఫైల్) :** సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంభర్ లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారీయా జిల్లాలో ఏపీ బీసీ స్టడీ సర్కిల్ ద్వారా నిర్వహించిన మెగా డీఎస్సీ లో కోచింగ్ తీసుకుని ఉద్యోగాలు సాధించిన అభ్యర్ధులను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ ద్వారా ఏపీ బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఆఫ్ లైన్ లో 18-11-2024 నుంచి 15-02-2025 వరకు 117 మందికి, ఆన్ లైన్ లో 24.4.2025 నుంచి 31.05.2025 వరకు 217 మందికి డీఎస్సీ కోచింగ్ అందించారు. వీరిలో సెకండరీ గ్రేడ్ టీచర్స్ 14 మంది, స్కూల్ అసిస్టెంట్ గా నలుగురు ఉద్యోగాలు పొందారు. ఆఫ్ లైన్ లో శిక్షణ పోందిన వారికి నెలకు రూ. 1500 చొప్పున రెండు నెలలు స్టైఫండ్ ఇవ్వటంతో పాటు రూ. 1000 విలువ కలిగిన మెటీరియల్ ను ఉచితంగా అందించారు. ప్రభుత్వ పాఠశాలలో విధ్యార్థులకు నాణ్యమైన విద్యా బోదన చేయటంతో పాటు బాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా నూతనంగా ఉద్యోగాలు పొందిన వారికి సూచించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ అధికారి మయూరి, ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు పాల్గొన్నారు.

## శ్రీశైలం దసరా ఉత్సవాల్లో మహాగౌరి అలంకారం, నందివాహన సేవ



**శ్రీశైలం(జర్నలిస్ట్ ఫైల్) :** శ్రీశైల క్షేత్రంలో జరుగుతున్న దసరా మహోత్సవాల్లో ఎనిమిదవ రోజు వైభవంగా సాగింది. ఉదయం అమ్మవారికి ప్రాతఃకాల పూజలు, విశేష కుంకుమార్చనలు, నవావరణార్చనలు, జపానుష్ఠానాలు, పారాయణాలు, సూర్య నమస్కారములు, చండీ హోమం, పంచాక్షరి, భ్రామరి, బాలా జపానుష్ఠానములు, చండీ పారాయణ, చతుర్వేద పారాయణాలు, కుమారీ పూజలు నిర్వహించారు.

రుద్రహోమం, రుద్రయాగాంగ జపములు, రుద్రపారాయణలతో ఆలయం ప్రతిధ్వనించింది. సాయంత్రం నవావరణార్చన, కుంకుమార్చన, చండీహోమం వంటి కార్యక్రమాలు ప్రత్యేకంగా నిర్వహించబడ్డాయి. రాత్రి తొమ్మిది గంటలకు కాళరాత్రి పూజ, అమ్మవారి ఆస్థాన సేవ, సువాసినీపూజలు ఘనంగా జరిగాయి.

దసరా ఉత్సవాల్లో భాగంగా ఈ రోజు అమ్మవారి ఉత్సవమూర్తిని మహాగౌరి స్వరూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. నవదుర్గలలో ఎనిమిదవ రూపమైన మహాగౌరిని అత్యంత శాంతమూర్తిగా భావిస్తారు. తెల్లని వస్త్రధారణలో, భుజాలలో త్రిశూలం, డమరుకం, వరముద్ర, అభయ హస్తంతో మహాగౌరి రూపంలో అమ్మవారి సౌందర్యాన్ని భక్తులు దర్శించుకున్నారు. మహాగౌరి ఆరాధనతో పాపాలు నశిస్తాయని, కష్టాలు తొలగిపోతాయని పురాణాలు చెబుతున్నాయి.

అలాగే నంది వాహనసేవను శ్రీస్వామి అమ్మవారి ఉత్సవమూర్తులతో వైభవంగా నిర్వహించారు. నందివాహనంపై వేంచేబు చేసి భక్తులకు దర్శనమివ్వడం విశేషంగా సాగింది. రోజంతా వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందారు.

## శిక్షణ కాలాన్ని సద్వినియోగం చేసుకోండి



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్) :** జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో శిక్షణ పొందుతున్న ప్రొబేషనరీ ఎస్సైలు సోమవారం గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌ను గౌరవపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంలో ఆయన ప్రొబేషనరీ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ – విధులను క్రమశిక్షణతో నిర్వహించాలని, ప్రజలతో, సహోద్యోగులతో, తక్కువ స్థాయి సిబ్బందితో గౌరవప్రదంగా ప్రవర్తించాలని సూచించారు. అప్పగించబడిన పనులను సమర్థవంతంగా, ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని ప్రాధాన్యం కల్పించారు.

ప్రతి విషయాన్ని లోతుగా విశ్లేషించి అవగాహన పెంచుకోవాలని, చేసే ప్రతీ పనిలో పోలీస్ శాఖ ప్రతిష్ట మరింత పెరుగునట్లు నడుచుకోవాలని సూచించారు. నూతన చట్టాలపై అవగాహన సాధించడం, వ్యక్తిగత పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవడం, బాధితుల పట్ల మానవతా దృక్పథంతో సమయస్ఫూర్తిగా వ్యవహరించడం చాలా అవసరమని స్పష్టం చేశారు.

శిక్షణ కాలం ప్రొబేషనరీ అధికారుల భవిష్యత్తు వృత్తి జీవితానికి అత్యంత కీలకం కాబట్టి దాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ వకుల్ జిందాల్ పిలుపునిచ్చారు.

## అమ్మవారి సన్నిధిలో సహస్ర లింగార్చన

**బ్రహ్మంగారిమఠం (కడప జిల్లా) జర్నలిస్ట్ ఫైల్** బ్రహ్మంగారి మఠం మండలం స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు అయ్యపు వెంకట సురేష్ బాబు కార్యదర్శి సుంకు సురేష్ బాబు కోశాధికారి దుగ్గిశెట్టి వెంకటేశ్వర్లు మాజీ అధ్యక్షులు బన్నూరు కృష్ణమూర్తి మాజీ కమిటీ సభ్యులు ముచ్చర్ల శేషయ్య పబ్బతి నాగేశ్వరరావు బింగి సుధాకర్ మహిళా మండల అధ్యక్షురాలు పబ్బతి లక్ష్మీదేవి యువజన సంఘం నాయకులు యాదాళ్ళ వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో రంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా ఈరోజు సహస్ర లింగార్చన కార్యక్రమం దేదీప్యమానంగా జరిగినది. ఈ కార్యక్రమమంతయు ఆలయ ప్రధాన అర్చకులు మండల పురోహితులు రంగసముద్రం మధుసూదన శర్మ మరియు జూటూరు నరసింహ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# ప్రతీ ఆర్జీ పరిశీలించాల్సిందే



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్టు ఫైల్) :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)లో అందిన ప్రతీ ఆర్జీ పరిశీలించాల్సిందేనని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. పి.జి.ఆర్.ఎస్ నిర్వహిస్తున్న తీరు, పరిష్కారం చేస్తున్న విధానాన్ని, కౌంటర్ లను జిల్లా కలెక్టర్ సోమవారం పరిశీలించారు. అనంతరం కొన్ని చేర్పులు మార్పులకు శ్రీకారం చుట్టారు. రెవిన్యూ, జి.ఎస్.డబ్ల్యు.ఎస్, రిజిస్ట్రేషన్, విద్యా, పోలీస్, విద్యుత్ తదితర శాఖలకు సంబంధించిన వినతులు ఎక్కువగా వస్తున్నట్లు గుర్తించి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ప్రతి అర్జీ నిశితంగా పరిశీలించాలన్నారు. క్షేత్ర స్థాయిలోకి వెళ్లి వాస్తవాలు తెలుసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతీ అర్జీని నిర్దేశిత సమయంలో పరిష్కరించాల్సిందే అన్నారు. ఆర్జీలో వివరాలు ముందుగా అవగాహన చేసుకోవాలని, అర్జీ ప్రభుత్వ విధానాలకు సంబంధించిందా లేదా ఇతర అంశాలకు సంబంధించిందా చూడాలని ఆదేశించారు. ఆర్జీలకు సంబంధించి స్పష్టమైన, వాస్తవ వివరాలు మాత్రమే ఇవ్వాలని చెప్పారు.

సోమవారం అందిన అర్జీలు శుక్రవారం నాటికి పూర్తి చేసి డేటాను అప్ లోడ్ చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్దేశిత సమయానికి ఏ అర్జీ దాటరాదని, ఎస్.ఎల్.ఏ తరువాతకు వెళ్లరాదని స్పష్టం చేశారు. ప్రీ ఆడిట్ సక్రమంగా చేయాలని అన్నారు. అర్జీలు స్వీకరించినట్లు రసీదులను ప్రతి ఒక్కరికీ ఇచ్చే విధంగా పి.జి.ఆర్.ఎస్ కార్యకర్తలు చూడాలని ఆదేశించారు. అనంతరం ప్రజల నుండి 222 అర్జీలను స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, పి.జి.ఆర్.ఎస్ నోడల్ అధికారి గంగారాజు, డిప్యూటీ కలెక్టర్ విజయ లక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కళ్యాణ చక్రవర్తి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వర రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. శంకర్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆటోనగర్ నిర్మాణానికి సహకరించండి

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** ఆటోనగర్ నిర్మాణానికి, నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ను కోరారు. ఉప్పలపాడు గ్రామంలో ప్రతిపాదిత ఆటోనగర్ ప్రాజెక్టుకు సంబంధించిన కీలక అభ్యర్థనలు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే, ఆటోనగర్ స్థల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని, అలాగే నియోజకవర్గ అభివృద్ధికి డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ నిధుల ద్వారా సహకారం అందించాలని కోరారు. ఈ మేరకు లిఖితపూర్వక పత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు.

పల్నాడు జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే అరవింద బాబు, ఉప్పలపాడు గ్రామంలో ఆటోనగర్ ప్రాజెక్టు ప్రతిపాదనలో భాగంగా ఉన్న స్థల కేటాయింపు విషయంలో జాప్యాలు జరుగకుండా వేగవంతమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ ప్రాజెక్టు జిల్లా ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమైనదని, స్థానిక ఆటో రిక్షా డ్రైవర్లు, మెకానిక్స్‌లు మరియు చిన్న వ్యాపారులకు ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని వివరించారు. ప్రస్తుతం ప్రతిపాదనలో ఉన్న ఈ ప్రాజెక్టుకు అవసరమైన స్థల కేటాయింపు ఆలస్యం వల్ల స్థానికులు ఇబ్బంది పడుతున్నారని, దీనిని త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

అలాగే, నరసరావుపేట నియోజకవర్గంలో రోడ్లు, విద్యుత్, తాగునీరు, ఆరోగ్యం వంటి రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు డి.ఎం.ఎఫ్. నిధులను ఉపయోగించాలని ఎమ్మెల్యే కోరారు. పల్నాడు జిల్లాలో మైనింగ్ కార్యకలాపాలు ఎక్కువగా ఉన్నందున, ఈ నిధులు స్థానిక ప్రజల సంక్షేమానికి మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఉపయోగపడతాయని ఆయన గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల, ఈ అభ్యర్థనలను సానుకూలంగా స్వీకరించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వేగంగా చర్యలు తీసుకుంటామని, డీఎంఎఫ్ నిధుల వినియోగంలో నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్‌లో ఉల్లాసంగా సాగుతున్న జాతీయ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)** గుంటూరులోని విజ్ఞాన్ యూనివర్సిటీ వేదికగా ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 62వ జాతీయ చెస్ చాంపియన్‌షిప్ ఎనిమిదో రౌండ్ ముగిసే సరికి, పీఎస్‌పీబీకి చెందిన నాలుగుసార్లు జాతీయ విజేత జీఎం కృష్ణన్ శశికిరణ్ తన జట్టు సహచరుడు జీఎం దీప్ సెన గుప్తాపై గెలిచాడు. అదే జట్టుకు చెందిన మరో గ్రాండ్‌మాస్టర్ అభిజీత్ గుప్తా యూపీకి చెందిన ఐఎం ఎలెక్ట్ అజయ్ సంతోష్ పర్వతరెడ్డిపై విజయం సాధించారు. దీంతో సశికిరణ్, అభిజీత్‌లు చెరో 7 పాయింట్లతో టాప్‌లో నిలిచారు. వీరికి సగం పాయింట్ వెనుక ఆరు మంది ఆటగాళ్లు (తమిళనాడు జీఎం ఇనియన్, రైల్వేస్ జీఎం దీపన్ చక్రవర్తి, నలుగురు ఐఎంలు) ఉన్నారు.

రూయ్ లోపెజ్ గేమ్‌లో సశికిరణ్, దీప్ పావుల నిర్మాణాన్ని కుదిపేసి పైచేయి సాధించాడు. చివర్లో జరిగిన క్వీన్, మైనర్ పీస్ పోరులో దీప్ చేసిన తప్పు చెక్‌తో సశి సులభంగా గెలిచాడు. చెక్‌మేట్ లేదా క్వీన్ నష్టం తప్పదని గ్రహించిన దీప్ రాజీనామా చేశాడు.

ఐఎం అజయ్‌తో జరిగిన కింగ్స్ ఇండియన్ డిఫెన్స్ మ్యాచ్‌లో అభిజీత్ నిరంతర దాడి చేస్తూ, 68 మూవ్‌లలో విజయం సాధించాడు.

టాప్ సీడ్ జీఎం పి. ఇనియన్ (తమిళనాడు) తన సహచరుడు ఐఎం హర్ష్ సురేష్‌పై ఘన విజయం సాధించాడు. సిసిలియన్ డిఫెన్స్‌లోని కనాల్ అటాక్ ఆడి, నైట్ సాక్రిఫైస్ చేసి, వెంటనే బిషప్ సాక్రిఫైస్ కూడా ఇచ్చి, హర్ష్ కింగ్సైడ్‌ను కూల్చేశాడు. చివరికి క్వీన్ కోల్పోయిన హర్ష్ ఓటమిని అంగీకరించాడు.

ఐదు సార్లు కామన్వెల్త్ విజేత అయిన సూర్యశేఖర్ గాంగూలీ (పీఎస్‌పీబీ) అయితే వరుసగా నాలుగోసారి డ్రాకే పరిమితమయ్యాడు. ఈ రౌండ్‌లో రైల్వేస్ ఐఎం ఎస్. నితిన్తో రూయ్ లోపెజ్ గేమ్‌లో పాయింట్ పంచుకున్నాడు.

హర్యానాకు చెందిన ఐఎం ఆదిత్య ధింగ్రా ఆంధ్ర జీఎం ఎం.ఆర్. లలిత్ బాబు పై అద్భుత విజయం సాధించారు. ముప్పుతప్పించేందుకు లలిత్ రుక్‌ను వదులుకోవాల్సి రావడంతో, 48 మూవ్‌లలో అతను ఓటమి అంగీకరించాడు.

రైల్వేస్ జీఎం జె. దీపన్ చక్రవర్తి ఆత్మవిశ్వాసంగా ఆడి, ఛత్తీస్‌గఢ్ ఆటగాడు ఆయాన్ గర్గ్‌పై గెలిచి స్టాండింగ్స్‌లో టాప్‌కు చేరువయ్యాడు. అదే విధంగా, కేరళ ఐఎం గౌతమ్ కృష్ణ ఒడిశాకు చెందిన హర్షిత్ రంజన్ సాహూపై నైట్ ఎండింగ్‌లో విజయం సాధించాడు.

రైల్వేస్ ఐఎం ఉత్సబ్ చటర్జీ – పీఎస్‌పీబీ జీఎం సేతురామన్ ఎస్.పీ. మధ్య సిసిలియన్ డిఫెన్స్‌లో ఆసక్తికర పోరు సాగి చివర్లో పొరపాట్ల వలన డ్రాగా ముగిసింది.

రైల్వేస్ ఆటగాళ్లు అరోన్యక్ ఘోష్ %-% అయుష్ శర్మ పోరు కేవలం 19 మూవ్‌లకే ముగిసింది. త్రిపుట పునరావృతం కారణంగా వీరిద్దరూ పాయింట్లు పంచుకున్నారు.

**ముఖ్య ఫలితాలు 8వ రౌండ్**

సశికిరణ్ కృష్ణన్ (పీఎస్‌పీబీ) 7 పాయింట్లు ఓడించాడు – దీప్ సెంగుప్తా (పీఎస్‌పీబీ) 6 పాయింట్లు

అభిజీత్ గుప్తా (పీఎస్‌పీబీ) 7 పాయింట్లు – గెలిచాడు – అజయ్ సంతోష్ పర్వతరెడ్డి (యూపీ) 6 పాయింట్లు

ఇనియన్ పి.ఏ (తమిళనాడు) 6½ పాయింట్లు – గెలిచాడు – హర్ష్ సురేష్ (తమిళనాడు) 6 పాయింట్లు

జె. దీపన్ చక్రవర్తి (రైల్వేస్) 6½ పాయింట్లు – గెలిచాడు – ఆయాన్ గర్గ్ (ఛత్తీస్‌గఢ్) 5½ పాయింట్లు

ఆదిత్య ధింగ్రా (హర్యానా) 6½ పాయింట్లు – గెలిచాడు – ఎం.ఆర్. లలిత్ బాబు (ఆంధ్రప్రదేశ్) 5½ పాయింట్లు

గౌతమ్ కృష్ణ (కేరళ) 6½ పాయింట్లు – గెలిచాడు – హర్షిత్ రంజన్ సాహూ (ఒడిశా) 5½ పాయింట్లు వచ్చాయి.

# ఆసియా కప్ విజేత భారత్



కఠిన పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన తెలుగు తేజం తిలక్ వర్మ (69 నాటౌట్) వీరోచిత ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. సంజు శాంసన్ (24), శివం దూబె (33) జతగా విలువైన భాగస్వామ్యాలు నిర్మించిన తిలక్.. భారత్‌ను గెలుపు బాటలో నడిపించాడు. తిలక్ వర్మ క్లాస్, మాస్ మేళవింపుతో కూడిన ఇన్నింగ్స్‌కు నెమ్మదిగా ఒత్తిడిలో చిత్తయిన పాకిస్తాన్ ఆసియా కప్‌లో ముచ్చటగా మూడోసారి భారత్ చేతిలో భంగపాటుకు గురైంది. తిలక్ దిద్దిన విజయంతో భారత్ రికార్డు తొమ్మిదోసారి ఆసియా కప్ విజేతగా అవతరించింది.

**దుబాయ్ :** తెలుగు తేజం తిలక్ వర్మ (69 నాటౌట్, 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) చితక్కొట్టాడు. ఉత్కంఠభరిత టైటిల్ పోరులో మిస్టర్ కూల్ ఇన్నింగ్స్ ఆడిన తిలక్ వర్మ అజేయ అర్ధ సెంచరీతో భారత్‌కు అద్వితీయ విజయాన్ని అందించాడు. తిలక్ వర్మకుతోడు శివం దూబె (33, 22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), సంజు శాంసన్ (24, 21 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించటంతో ఆదివారం దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ ఫైనల్లో పాకిస్తాన్‌పై భారత్ 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 147 పరుగుల లక్ష్యాన్ని 19.4 ఓవర్లలోనే ఛేదించిన భారత్.. రికార్డు 9వ ఆసియా కప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. తొలుత పాకిస్తాన్ 19.1 ఓవర్లలో 146 పరుగులకు కుప్పకూలింది. స్పిన్నర్లు కుల్‌దీప్ యాదవ్ (4/30), అక్షర్ పటేల్ (2/26), వరుణ్ చక్రవర్తి (2/30), పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా (2/25) సమిష్టిగా రాణించారు. పాక్ ఓపెనర్లు ఫర్హాన్ (57, 38 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లు), ఫకర్ జమాన్ (46, 35 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరిసినా.. మిడిల్, లోయర్ ఆర్డర్ స్పిన్ మాయకు కుప్పకూలింది. ఆసియా కప్ ఫైనల్లో భారత్, పాకిస్తాన్ తొలిసారి తలపడగా.. టీమ్ ఇండియా అలవోక విజయం అందుకుంది.

**తిలక్ వర్మ షో :** 147 పరుగుల ఛేదనలో భారత్ దారుణంగా తడబడింది. ఫామ్‌లో ఉన్న అభిషేక్ శర్మ (5) సహా శుభ్‌మన్ గిల్ (12), సూర్యకుమార్ యాదవ్ (1) తొలి నాలుగు ఓవర్లకే డగౌట్‌కు చేరారు. పాక్ పేసర్లు ఉత్సాహంలో విజృంభిస్తున్నవేళ క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ (69 నాటౌట్) అసమాన ఇన్నింగ్స్ ఆడాడు. ఒత్తిడిలో ఎంతో సంయమనంతో ఆడిన తిలక్ ఆఖరు ఐదు ఓవర్లలో జూలు విదిల్చాడు. మూడు ఫోర్లు, మూడు సిక్సర్లు బాదిన తిలక్ 41 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించాడు. తొలుత సంజు శాంసన్ (24)తో కలిసి నాల్గో వికెట్‌కు 50 బంతుల్లో 57 పరుగులు జోడించాడు. శివం దూబె (33)తో కలిసి ఐదో వికెట్‌కు 40 బంతుల్లోనే 60 పరుగులు పిండుకున్నాడు. దూబె సైతం రెండేసి సిక్సర్లు, ఫోర్లతో మెరువగా.. పాక్ బౌలర్లు ఒత్తిడిలో కూరుకున్నారు. ఆఖర్లో దూబె అవుటైనా.. రింకు సింగ్ (4 నాటౌట్) విన్నింగ్ షాట్‌తో లాంఛనం ముగించాడు. పాక్ బౌలర్లలో ఫహీమ్ అష్రాఫ్ (3/29) మూడు వికెట్లు పడగొట్టాడు.

**ఫర్హాన్, ఫకర్ దూకుడు :** టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన పాకిస్తాన్‌కు ఓపెనర్లు ఫర్హాన్ (57), ఫకర్ జమాన్ (46) అదిరే ఆరంభం అందించారు. ఫర్హాన్ భారత బౌలర్లపై ఎదురుదాడి చేశాడు. మరో ఎండ్‌లో ఫకర్ జమాన్ చక్కటి సహకారం అందించాడు. ఫర్హాన్ దండెత్తటంతో స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ తొలి రెండు ఓవర్లలోనే 23 పరుగులు సమర్పించుకున్నాడు. ఫర్హాన్ ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 35 బంతుల్లో అర్ధ సెంచరీ బాదాడు. ఫర్హాన్ జోరుతో పాకిస్తాన్ భారీ స్కోరు దిశగా సాగింది. పవర్‌ప్లేలో వికెట్ పడలేదు, దీంతో భారత బౌలర్లు ఒత్తిడిలో పడ్డారు. ఇన్నింగ్స్ పదో ఓవర్లో వరుణ్ చక్రవర్తి మాయకు ఫర్హాన్ నిష్క్రమించాడు. దీంతో భారత్ కాస్త తేరుకుంది.

**మాయ చేశారు :** పాకిస్తాన్ ఓ దశలో 113/1తో పటిష్టంగా నిలిచింది. 200 పరుగులపై కన్నేసిన పాక్‌ను బౌలర్లు సమిష్టిగా కొట్టారు. దీంతో పాక్ చివరి 9 వికెట్లను 33 పరుగులకే కోల్పోయింది. తొలుత తడబడిన కుల్‌దీప్.. తన ఆఖరు ఓవర్లో ఏకంగా మూడు వికెట్లు పడగొట్టాడు. వరుణ్ చక్రవర్తి ఓవర్లో భారీ సిక్సర్ బాదిన ఫకర్ జమాన్.. తర్వాతి బంతికి వికెట్ కోల్పోయాడు. ఇక్కడ్నుంచి నిలకడగా వికెట్లు పడగొట్టిన భారత్.. మ్యాచ్‌ను చేతుల్లోకి తీసుకుంది. టాప్-3 బ్యాటర్లు ఫర్హాన్, ఫకర్, ఆయుబ్ (14) మినహా ఆ జట్టులో మరో బ్యాటర్ రెండెంకల స్కోరు సాధించలేదు. హారీశ్ (0), సల్మాన్ (8), హుస్సేన్ (1), నవాజ్ (6), షహీన్ షా (0), ఫహీమ్ (0), రవూఫ్ (6)లు తేలిపోయారు. 19.1 ఓవర్లలో 146 పరుగులకు పాకిస్తాన్ కథ ముగిసింది. భారత బౌలర్లలో బుమ్రా (2/25), వరుణ్ (2/30), అక్షర్ (2/26), కుల్‌దీప్ (4/30) రాణించారు.

## పాంగి రాజారావుకు ఘన స్వాగతం



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పాంగి రాజారావు తొలిసారి గుంటూరు జిల్లా పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఆయనకు సాదర స్వాగతం పలికి ఘనంగా సన్మానం చేశారు.

జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాంగి రాజారావు మాట్లాడుతూ – ఎస్టీ నాయకులను గుర్తించి బీజేపీలోకి చేర్చి గిరిజన మోర్చాను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్టీలలో విజ్ఞానం, చైతన్యం ఉన్నవారిని ప్రోత్సహించడం ద్వారా పార్టీని మరింత బలపరచవచ్చన్నారు. అలాగే ఎస్టీ సమస్యలను గుర్తించి, అధికారులతో చర్చించి పరిష్కారం దిశగా మోర్చా ముందుకు రావాలని సూచించారు.

ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గారపాటి తపన చౌదరి హాజరయ్యారు. బీజేపీ ఎల్లప్పుడూ ఎస్టీలకు అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో వస్తున్న అవకాశాలను ఉపయోగించుకుని వ్యక్తిగత అభివృద్ధితో పాటు పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, జోనల్ ఇన్‌చార్జి దేవసోత్ వెంకటేశ్వర్ల నాయక్, శ్రీను నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బజరంగ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** మంత్రి నారా లోకేష్ శాసనసభ్యులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గంలో సోమవారం విస్తృతంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేయబడ్డాయి. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు బాధితులకు లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్వోసీ) రూపంలో ఆర్థిక చేయూత అందించింది ప్రభుత్వం.

వడ్డేశ్వరం గ్రామానికి చెందిన వడ్డేశ్వరం పున్నయ్యకు రూ. 2 లక్షల ఎల్వోసీ మంజూరైంది. టీడీపీ సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూధనరావు, గ్రామ అధ్యక్షుడు ఈపూరి బాబు మంజూరుపత్రాన్ని అందజేశారు. పున్నయ్య కుటుంబ సభ్యులు మంత్రి నారా లోకేష్ చొరవపై కృతజ్ఞతలు తెలిపారు.

మంగళగిరి కొప్పరావు కాలనీకి చెందిన బేత వెంకటలక్ష్మికి రూ. 1.5 లక్షల ఎల్వోసీ మంజూరైంది. మంజూరుపత్రాన్ని టౌన్ అధ్యక్షుడు పడవల మహేష్, 19వ వార్డు అధ్యక్షుడు చెల్లూరి వీర వెంకట సత్యన్నారాయణ, శివాలయం ట్రస్ట్ బోర్డు సభ్యుడు జంజనం వెంకట సుబ్బారావు, యువతా కార్యదర్శి తిరువీధుల సతీష్ తదితరులు అందజేశారు.

రామచంద్రపురం గ్రామానికి చెందిన కుర్రే శ్రీనివాసరెడ్డికి రూ. 1.75 లక్షల ఎల్వోసీ మంజూరైంది. ఈ చెక్కును గ్రామ అధ్యక్షుడు కుర్ర లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షుడు కుర్రే మహేశ్వరరెడ్డి, భీమిరెడ్డి సత్యన్నారాయణ, ఈమని సూరి రెడ్డి అందజేశారు.

మంచికలపూడి గ్రామానికి చెందిన యార్లగడ్డ ఉమాదేవికి రూ. 50 వేల ఎల్వోసీ మంజూరైంది. ఈ మంజూరుచెక్కును గ్రామ నాయకుడు యార్లగడ్డ శ్రీనివాసరావు బాధితురాలికి చేరవేశారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు మంత్రి నారా లోకేష్ పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## ఉజ్వల యోజన 3.0ను సద్వినియోగం చేసుకోవాలి



**కాకుమాను, (జర్నలిస్ట్ ఫైల్):** దేశం లో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగా నిరుపేద మహిళల కొరకు కేంద్ర ప్రభుత్వం ఉజ్వల యోజన పథకం ను అమలు చేస్తున్నట్లు బీజేపీ మైనారిటీ మోర్చ రాష్ట్ర నాయకులు డా. షేక్ అబ్దుల్ ఖుద్దుస్ తెలిపారు. కాకుమాను మండలం లో గల శ్రీ పూర్ణ ఇండేన్ గ్యాస్ నిర్వాహకులతో బీజేపీ నాయకులు ఉజ్వల యోజన 3.0 పథకం కు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు షేక్ అబ్దుల్ ఖుద్దుస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఉజ్వల యోజన 3.0 పథకం ను నిరుపేద మహిళల కు ఉచితంగా ఎల్ పి జి గ్యాస్ కనెక్షన్ లు అందించేందుకు లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం నాటికి మొత్తం గా సుమారు 10.35 కోట్ల కుటుంబాలకు ప్రయోజనాలు ను విస్తరించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో పూర్ణ ఇండెన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు రత్న కుమారి, బీజేపీ జిల్లా నాయకులు శ్రీధర్ శర్మ, బీజేపీ

## మఠాధిపతి నియామకం కోసం కార్యచరణ



**బ్రహ్మంగారిమఠం(కడప జిల్లా) జర్నలిస్ట్ ఫైల్ :** ఆంధ్రప్రదేశ్ లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బ్రహ్మంగారి మఠం పీఠాధిపతి నియామకంలో ధార్మిక పరిషత్ నియమించిన ప్రత్యేక అధికారి ఆజాద్ గురువారం ప్రకటన విడుదల చేశారు

బ్రహ్మంగారిమఠం పీఠాధిపతి నియామకం కొరకు సంప్రదాయానికి చెందిన పీఠాధిపతులు భక్తులు శిష్యులు ఆశావహుల నుండి అభిప్రాయాలు సలహాలు సేకరించనున్న ప్రత్యేక అధికారి ఆజాద్. అక్టోబర్ 28వ తేదీ 11 గంటలకు బ్రహ్మంగారిమఠంలో సమావేశం నిర్వహించనున్న చంద్రశేఖర్ ఆజాద్. సమావేశానికి హాజరయ్యే వ్యక్తులు వారి అమూల్యమైన సలహాలను సూచనలను ఆధారాలతో లిఖితపూర్వకంగా మౌఖికంగా క్లుప్తంగా తెలియజేయవలసిందిగా కోరారు. ఇట్టి సమావేశంలో సూచనలు అభిప్రాయాలను ధార్మిక పరిషత్ కు సమర్పించినట్లు ప్రత్యేక అధికారి ఆజాద్ ఓ ప్రకటన తెలిపారు



## మహా చండీగా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వాసవి మాత

- ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న దసరా మహోత్సవములు

**పెడన, సెప్టెంబరు 29 (జర్నలిస్ట్ ఫైల్)**

కృష్ణాజిల్లా, పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రము నందు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా పర్యవేక్షణలో శ్రీదేవి శరన్నవరాత్ర దసరా మహోత్సవములు అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. 7వరోజు భక్తులకు శ్రీ మహా చండీ అవతారంలో దర్శనమిచ్చిన ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత. ఈరోజు ఉభయ దాతులైన పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు మామిడి శ్రీరామచంద్రమూర్తి సావిత్రి మామిడి ఆనంద సత్యనారాయణ రేణుక కాలేపల్లి సత్యనారాయణ (బంగారం) గీత దంపతులచే ఉదయం తీర్థపు బిందె ఊరేగింపు గణపతి పూజ శివపార్వతులకు అభిషేకం శ్రీ వాసవి మాత ఉత్సవిగ్రహానికి అభిషేకములు శ్రీ మహాచండీ హోమం తదితర పూజా కార్యక్రమాలను వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు నేతృత్వంలో కోట సతీష్ శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సామూహిక కుంకుమ పూజ కార్యక్రమంలో 100 మంది మహిళా భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి కెసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన కార్యవర్గ సభ్యులు మహిళా భక్తులు లలిత పారాయణ అత్యంత భక్తిశ్రద్ధలతో చదివారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి క్షేత్రము నందు పట్టణ భగవద్గీత గోల్డ్ మెడలిస్ట్ చిట్టూరి ధరణి సబ్బిశెట్టి లహరి సారథ్యంలో ఆర్యవైశ్య బాల బాలికలు ప్రదర్శించిన భక్తి పాటల కోలాటం, బతుకమ్మ పాటల నృత్య ప్రదర్శన పలువురు భక్తులను ఎంతగానో ఆకర్షించింది. పెడన పట్టణ పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ వాసవి మాతను దర్శించుకున్న భక్తులకు ఉభయ దాతలు మామిడి శ్రీరామచంద్రమూర్తి మామిడి ఆనంద సత్యనారాయణ కాలేపల్లి సత్యనారాయణ (బంగారం) కుటుంబ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెడన మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేసు శ్రీనివాస్ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కొల్లిపర నరసింహారావు కార్యదర్శి జవాజి నాగు ఆర్థిక సలహాదారులు సమయమంతులు ముత్యాలరావు ఉత్సవాల కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణగుప్తా కార్యవర్గ సభ్యులు జల్లూరి సత్యనారాయణ బోదినపల్లి శ్యాం ప్రసాద్ సభ్యులు భవిరిశెట్టి నాగేశ్వరరావు ఉదయగిరి గోపాల్ శ్రీ వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు తమ్మన లక్ష్మి తాయారు కెసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ వైద్య విధానాలపై మక్కువ పెంచుకోవాలి



**ఉయ్యూరు, సెప్టెంబరు 29 (జర్నలిస్ట్ ఫైల్)**

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ ఫిజియోథెరపీ వైద్య విధానాలపై మక్కువ పెంచుకోవలసిన అవసరం ఉందని అను మై బేబీ హాస్పిటల్స్ వైద్య నిపుణులు, ఫిజియోథెరపిస్ట్ త్రిపురనేని మౌనిక సూచించారు. ఎనిమిదవ ఆంధ్ర ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్సిసి ఆధ్వర్యంలో విశ్వశాంతి పాఠశాలలో నిర్వహిస్తున్న వార్షిక శిక్షణ శిబిరంలో సుమారు 700 మంది ఎన్ సిసి క్యాడెట్స్ పాల్గొన్నారు. పది రోజులపాటు జరగనున్న ఈ శిక్షణ శిబిరంలో ఫిజియోథెరపీ వైద్య విధానాలపై అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీస్తుపూర్వం నుంచి ఫిజియోథెరపీ అందుబాటులో ఉన్నప్పటికీ 1953 నుంచి మన ఇండియాలో ప్రజాదరణ పొందుతుందన్నారు. చిన్నతనం నుంచే ఫిజియోథెరపీపట్ల అవగాహన కలిగి ఉండటం ద్వారా మెడిసిన్ కి దూరంగా ఉండి సునయాసంగా చికిత్స పొందవచ్చు అన్నారు. ఫిజియోథెరపీలో ఉన్న దశలను ప్రాక్టికల్గా విద్యార్థులకు వివరించారు. డాక్టర్ మౌనికను ఫ్లైట్ లెఫ్టినెంట్ జాన్సన్ సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జె డబ్ల్యు అధికారి సూరజ్, ఎన్సిసి అధికారులు బ్రహ్మేశ్వరరావు, నీలి రామ్మోహన్, కల్పనా, భాస్కరరావు, తిరుపతి రెడ్డి, జీసిఐ హారిక, పి ఐ స్టాఫ్ బీస్ట్ పాల్గొన్నారు.

## ఘనంగా దసరా ఉత్సవాలు

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 29 (జర్నలిస్ట్ ఫైల్)**



ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం లోని కిలేశపురం గ్రామంలో విజయదుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. కిలేశపురం జూపూడి గ్రామాలలోని అమ్మవారి భక్తులు భవానీ మాలాధారణ తీసుకొని భక్తిశ్రద్ధలతో గత తొమ్మిది సంవత్సరాలుగా కనకదుర్గ అమ్మవారి విగ్రహాన్ని కిలేశపురంలోని రెడ్డి క్రషర్ వద్ద ఏర్పాటు చేసుకొని కన్నుల పండుగగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈరోజు చండి అలంకరణలో భాగంగా గణపతి హోమం దుర్గా హోమంను భక్తిశ్రద్ధలతో నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అక్టోబర్ ఒకటో తేదీన బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని కమిటీ సభ్యులు తెలిపారు. తమ గ్రామాల పరిధిలో విగ్రహ ఏర్పాటు కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి నిర్వాహకులు కమిటీ సభ్యులు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# మూలా నక్షత్రం రోజున రద్దీకి తగ్గట్లు ఏర్పాట్లు



- ఎంతమంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా చర్యలు
- ఉచితంగా పంపిణీ చేసేందుకు రెండు లక్షల చిన్న లడ్డూలు
- మంచినీటి బాటిళ్ళు, పాలు, బిస్కెట్లు వంటి వాటిని అదనంగా సిద్ధంగా ఉంచిన అధికారులు
- ఏర్పాట్లపై మంత్రుల బృందం, అధికారుల సమీక్ష

**విజయవాడ, సెప్టెంబరు 29 (జర్నలిస్ట్ ఫైల్)**

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో కీలక ఘట్టమైన మూలానక్షత్రం రోజున భక్తులకు త్వరితగతిన అమ్మవారి దర్శనం కల్పించేందుకు చేసిన ఏర్పాట్లపై మంత్రుల బృందం ఆదివారం సాయంత్రం కమాండ్ కంట్రోల్ రూమ్ లో సమావేశమై సమీక్ష నిర్వహించారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత.. దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ కె.రామచంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు, ఆలయ ఈవో వీకే శీనా నాయక్.. మూలా నక్షత్రం రోజున అమ్మవారి దర్శనానికి పెద్దఎత్తున తరలివచ్చే భక్తుల కోసం చేసిన ఏర్పాట్లపై చర్చించారు. సరస్వతీ దేవి అలంకారంలో అమ్మవారి దర్శనానికి రాత్రి 11 గంటల నుంచి భక్తులను క్యూలైన్లో దర్శనం కోసం పంపే ఏర్పాటు చేశామని గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనానికి వచ్చే అవకాశం ఉందని హోల్డింగ్ ఏరియాలో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని అధికారులు వెల్లడించారు . భక్తులు సహకరిస్తే అందరికీ అమ్మవారి దర్శన భాగ్యం కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం అమ్మవారిని 2 లక్షల పైచిలుకు భక్తులు దర్శనం చేసుకుంటారని అంచనా వేస్తున్నామని చెప్పారు. క్యూలైన్లు సజావుగా సాగేలా, అమ్మ దర్శన భాగ్యం త్వరితగతిన లభించేలా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. మంచినీటి బాటిల్లతో పాటు పాలు, బిస్కెట్లు వంటి వాటిని అదనంగా సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. ఎంతమంది వచ్చినా కోరినన్ని లడ్డూలు అందించేందుకు ఏర్పాటు చేశామన్నారు. తాత్కాలిక మరుగుదొడ్ల సంఖ్యను పెంచడం జరిగిందని.. పారిశుద్ధ్య చర్యలకు అదనపు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రకాశం బ్యారేజ్ కి వరద నీరు పోటెత్తుతున్న నేపథ్యంలో ఘాట్ల వద్ద తీసుకున్న చర్యలు పైనా చర్చించారు. జల్లు స్నానాలు చేసేందుకు భక్తులకు కల్పించిన సౌకర్యాలను వివరించారు. రేపు భక్తుల రద్దీ దృష్ట్యా చిన్న చిన్న ఆంక్షలు పెడుతున్నామని .. ఆర్జిత సేవలకు వచ్చే వారు నిర్ణీత గడువు లోగా చేరుకోవాలని ఆలయానికి సంబంధించిన వాహనాల్లోనే కొండపైకి వచ్చేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. అందరికీ అమ్మ దర్శన భాగ్యం కల్పించేందుకు అన్ని శాఖలతో కలిసి సమన్వయంతో ప్రణాళిక పనిచేస్తున్నామని చెప్పారు.

# ప్రపంచ దేశాల్లో యోగాకి ప్రత్యేక గుర్తింపు







- జాతీయ యోగాసన పోటీలు ప్రారంభోత్సవంలో ఉపసభాపతి రఘురామ కృష్ణరాజు, ఎంపీ కేశినేని శివనాథ్
- ఉత్సాహంగా పోటీ పడుతున్న క్రీడాకారులు

**విజయవాడ, సెప్టెంబరు 29 (జర్నలిస్ట్ ఫైల్)**

ప్రపంచ దేశాల్లో యోగాకి ప్రత్యేక గుర్తింపు తెచ్చింది సాక్షాత్తు మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ అని ఉపసభాపతి రఘురామ కృష్ణరాజు పేర్కొన్నారు. స్థానిక పీబీ సిద్ధార్థ ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో నాలుగు రోజుల పాటు జరగనున్న 6వ జాతీయ జూనియర్, సీనియర్-సి యోగాసన ఛాంపియన్‌షిప్‌ను నేడు రఘురామ కృష్ణరాజు ముఖ్యఅతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యోగా ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. అలాగే వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యోగాకు ప్రాధాన్యతనిచ్చి సాధన చేయాలన్నారు. గౌరవ అతిథిగా హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) మాట్లాడుతూ, యోగాసనాలు శారీరక, మానసిక ఆరోగ్యానికి పునాది అన్నారు. విజయవాడలో జాతీయ స్థాయి పోటీలు జరగడం గర్వకారణమన్నారు. యోగాసన క్రీడలను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చింది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలేనని పేర్కొన్నారు. రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ సంఘం గౌరవాధ్యక్షుడు గొట్టిపాటి వెంకట రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి సుమారు 1500 మందికి పైగా క్రీడాకారులు హాజరయ్యారన్నారు. ముందుగా క్రీడాకారులు చేసిన గౌరవ వందనాన్ని అతిథులు స్వీకరించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ సంఘం అధ్యక్షురాలు ఎ.రాధిక, ఉపాధ్యక్షుడు రాజశేఖరరెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.ప్రేమ్‌కుమార్, యోగాసన భారత్ స్పోర్ట్స్ కన్సల్టెంట్ శ్రేయస్ మార్కండేయ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి





- ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వ ప్రాధాన్యత
- ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్
- వరల్డ్ హార్ట్ డే సందర్భంగా కామినేని హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ
- గుండె ఆరోగ్య పరిరక్షణ ప్రాధాన్యతను తెలియజెప్పేలా ప్రదర్శన

**విజయవాడ, సెప్టెంబరు 29 (జర్నలిస్ట్ ఫైల్)**

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా కామినేని హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తో కలిసి ఆయన ప్రారంభించారు. గుండె సంబంధిత వ్యాధులు, గుండె ఆరోగ్య సంరక్షణ గురించి అవగాహన కల్పిస్తూ కానూరు సెంటర్ నుంచి తాడిగడప వరకు ర్యాలీ నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ ర్యాలీ ప్రారంభ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ.. ఆధునిక జీవన విధానాల కారణంగా ప్రస్తుతం ప్రజలు చిన్న వయసులో అనారోగ్యం బారినపడుతున్నారని అన్నారు. తనకు తెలిసిన ఓ 32 ఏళ్ల యువకుడు ఇటీవల గుండె జబ్బుతో హఠాత్తుగా మరణించాడని తెలిపారు. అందుకే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, తరచుగా వైద్య పరీక్షలు చేయించుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యనివ్వాలని సూచించారు. వ్యాయామం చేయ డం, మంచి జీవన శైలిని అవలంబించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా అవగాహన ర్యాలీని నిర్వహించిన కామినేని హాస్పిటల్స్ ను ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ అభినందించారు. కామినేనిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య సదుపాయాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. కామినేని మెడికల్ డైరెక్టర్ ఎన్.ఆర్.ఎస్. వర్ధన్ పర్యవేక్షణలో జరిగిన ఈ అవగాహన ర్యాలీలో డాక్టర్ కళ్యాణ్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఆర్. అర్చన, డాక్టర్ భరత్, డాక్టర్ సురేష్, కామినేని క్లస్టర్ హెడ్ పి. సునీల్ కుమార్, మార్కెటింగ్ హెడ్ రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయుల జీవితాలు మారేది ఎప్పుడు?




**అనంతపురం, సెప్టెంబరు 29:** రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నా ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు మాత్రం యథాతథంగానే కొనసాగుతున్నాయని రాష్ట్ర ఫ్యాప్టో కో–చైర్మన్, రాష్ట్ర జేఏసీ కో–చైర్మన్ జి. హృదయ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 16 నెలల కిందట ఏర్పడిన కూటమి ప్రభుత్వం నేడు రెండు సంవత్సరాలు దాటుతున్నా అప్పట్లో ఇచ్చిన హామీలు ఎక్కువగా నెరవేరలేదని ఆయన విమర్శించారు. పాలకులు ఇచ్చిన తీయని మాటలు ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగును నింపడం లేదని, పండుగ రోజుల్లో కూడా ప్రభుత్వాల నుంచి ఎటువంటి ప్రయోజనాలు అందడం లేదని ఆయన అన్నారు. ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం సాధించాలంటే ఉద్యమమే మార్గమని పేర్కొన్నారు. అక్టోబర్ 7న విజయవాడలో జరగబోయే రాష్ట్ర ఫ్యాప్టో ధర్నాను భారీ విజయవంతం చేయాలని ఉపాధ్యాయులందరూ హాజరై ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా ఫ్యాప్టో సన్నాహక సమావేశం జిల్లా చైర్మన్ ఆర్. శ్రీనివాస నాయక్ అధ్యక్షతన, సెక్రటరీ జనరల్ పురుషోత్తం ఆధ్వర్యంలో జరిగింది.

## ఫ్యాప్టో ధర్నాను విజయవంతం చేయండి



**పార్వతీపురం (జర్నలిస్ట్ ఫైల్):** అక్టోబర్ 7న విజయవాడలో జరగబోయే ఫ్యాప్టో ధర్నాను విజయవంతం చేయాలని ఫ్యాప్టో పరిశీలకుడిగా హాజరైన ఏజీఎస్ గణపతి పిలుపునిచ్చారు. సోమవారం పార్వతీపురం ఎన్జీవో హోమ్‌లో ఫ్యాప్టో జిల్లా చైర్మన్ పి. కూర్మినాయుడు అధ్యక్షతన జరిగిన సభ్య సంఘాల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రస్తుత కోటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా రంగం, ఆర్థిక సమస్యల పరిష్కారం లో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇప్పటికే జిల్లా కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాలు నిర్వహించామని, కానీ ప్రభుత్వం నుండి ఏ విధమైన స్పందన రాకపోవడంతో ఈసారి రాష్ట్ర కేంద్రంలో పెద్దఎత్తున ధర్నా చేపడుతున్నామని గణపతి వెల్లడించారు. సమావేశాన్ని ఉద్దేశించి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. మురళీమోహన్‌రావు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక ఆర్థిక బకాయిలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని వాటిని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాల నుండి తప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నాకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా నిలవాలని సమావేశం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే. భాస్కరరావు, ఎపిటిఎఫ్ 257 జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. బాలకృష్ణరావు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య కుటుంబాల ఆర్థిక అభివృద్ధికే జి.ఎస్.టి తగ్గింపు

○ **ఎమ్మెల్యే నసీర్ అహమ్మద్ వెల్లడి**

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్)**

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** సామాన్య కుటుంబాల ఆర్థిక అభివృద్ధికే ప్రభుత్వం జి.ఎస్.టి తగ్గింపు జరిగిందని గుంటూరు (తూర్పు) నజీర్ అహ్మద్ అన్నారు. రాష్ట్ర జి.ఎస్.టి అధికారులతో కలసి పట్టణంలోని లాలాపేట మార్కెట్ లో పలు దుకాణాలను సోమవారం సందర్శించారు. దుకాణదారులతో ముఖాముఖి మాట్లాడి జి.ఎస్.టి తగ్గింపుపై వారిలో ఉన్న అవగాహనను తెలుసుకున్నారు. పుస్తకాలు, ఇతర సామగ్రిపై ఎంత మేర జి.ఎస్.టి గతంలో ఉన్నది, ప్రస్తుతం ఎంత మేర తగ్గింపులో ఉన్నది తెలుసుకున్నారు. జి.ఎస్.టి తగ్గింపు వలన ధరల తగ్గుదల వివరాల బోర్డులను ప్రదర్శించాలని సూచించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జి.ఎస్.టి తగ్గింపుతో సామాన్య కుటుంబాలకు అత్యంత ప్రయోజనం కలుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం 4 స్లాబ్ లుగా ఉన్న జి.ఎస్.టిని రెండు స్లాబ్ లుగా తగ్గించిందని చెప్పారు. జి.ఎస్.టి తగ్గింపు వలన రాష్ట్ర ప్రభుత్వానికి ఎనిమిది వేల కోట్ల రూపాయలు ప్రతి ఏటా నష్టం వాటిల్లుతున్నప్పటికీ ప్రజల సంక్షేమం,



అభివృద్ధి దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం దీన్ని బలపరుస్తుందన్నారు. చేనేత కళా రంగంలో ఉన్నవారికి ఇది అత్యంత ప్రయోజనకరంగా ఉందని వారికి కేవలం జీరో శాతంతో జి.ఎస్.టి ఉంటుందన్నారు. పుస్తకాలు, స్టేషనరీ, ఇన్సూరెన్స్, వ్యవసాయ పరికరాలు, ఆరోగ్య సంబంధిత సామాగ్రి, తదితర అనేక అశాలపై అతి తక్కువ జి.ఎస్.టి ఉందన్నారు. వాహనాలు ఎలక్ట్రానిక్ గూడ్స్ పైన ధరలు తగ్గడం జరిగిందని చెప్పారు. ప్రతి కుటుంబానికి నెలకు 2 వేల నుండి 10 వేల రూపాయల వరకు ఆదా అవుతుందన్నారు. జి.ఎస్.టి జాయింట్ కమిషనర్ గీతా మాధురి మాట్లాడుతూ దసరా నుండి దీపావళి వరకూ ప్రత్యేక ప్రచార అవగాహన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో వివిధ అవగాహనా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందని అన్నారు. సామాన్య ప్రజలకు గృహ, నిత్యావసర వస్తువులు, ఆహారం, మందులు, విద్యా, స్టేషనరీ, బట్టలు, క్రీడా వస్తువులు, మహిళలు, పిల్లలు, రవాణా అంశాలకు సంబంధించి జిఎస్టి తగ్గింపు వల్ల ప్రయోజనం కలుగుతుందన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, ఉపాధిహామీ కూలీలు, మత్స్యకారులు, ఆక్వా రైతులు, ట్రేడింగ్ ఎంఎస్ఎంఇలు, నేత, హస్త కళాకారులు, పేపరు – ప్యాకేజింగ్, సెలూన్లు, స్పా, యోగా కేంద్రాలు, జిమ్, టైక్స్ టైల్స్ రంగాల్లో పనిచేసే వారికి, మానవ వనరుల అభివృద్ధి, డిజిటల్ సాంకేతికకు సంబంధించిన విద్య, జీవితబీమా, ఆరోగ్య బీమా, ఎలక్ట్రానిక్స్, ఎంట్రప్రెన్యూర్ షిప్పు, ఇ–కామర్స్ అండ్ గిగ్ ఎకానమీ, కనస్ట్రక్షన్ మెటీరియల్, టూరిజం – హాస్పిటాలిటీ, టాన్సుపోర్టు, లాజిస్టిక్స్, బొమ్మలు, స్పోర్ట్సు గూడ్స్, రెన్యువల్ ఎనర్జీ, ఆటోమొబైల్, మాన్యూఫ్యాక్చరింగ్ రంగాల్లో జి.ఎస్.టి తగ్గుదల ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జి.ఎస్.టి డిప్యూటీ కమిషనర్ పి.శ్రీనివాస్, సహాయ కమిషనర్లు వెంకటేశ్వరరావు, ఆర్.అనసూయ, మల్లిఖార్జున,

## నూతన జీఎస్టీతో రాష్ట్ర ప్రజలకు రూ.8 వేల కోట్ల ప్రయోజనం

○ **ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జీఎస్టీతో రాష్ట్ర ప్రజలకు రూ. 8 వేల కోట్ల మేర ప్రయోజనం చేకూరుతుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ఈ సంస్కరణలు రైతులు, మహిళలు, చిన్న వ్యాపార వర్గాలకు గేమ్‌చేంజర్ అవుతాయని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0 వల్ల రాష్ట్రానికి రూ. 8 వేల కోట్ల అదనపు ఆదాయం లభించనుందని, పాఠ్యపుస్తకాలు, మందులు, ట్రాక్టర్లు వంటి అవసరమైన వస్తువులపై పన్ను తగ్గింపుతో ప్రజల ఖర్చులు తగ్గి కొనుగోలు శక్తి పెరుగుతుందని వివరించారు. ధరలు తగ్గడం వలన ఎంఎస్ఎంఈ రంగం బలోపేతం అవుతుందని, వ్యాపారులు, ఉద్యోగులు, నిపుణులందరికీ లబ్ధి చేకూరుతుందని అన్నారు.

ఎరువులు, వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీ 12–



18% నుంచి 5% కు తగ్గించడంతో రైతుల ఉత్పత్తి ఖర్చు గణనీయంగా తగ్గుతుందని చెప్పారు. కోల్డ్ స్టోరేజ్, సాగునీటి సేవలపై జీఎస్టీ పూర్తిగా తొలగించడం వల్ల పంటలు ఎక్కువకాలం నిల్వ చేయడం, మంచి ధరలకు అమ్మకం సాధ్యమవుతుందని వివరించారు. అలాగే అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రూ. 20 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని గుర్తుచేశారు. దీని వలన వ్యవసాయ రంగానికి భారీ ఊరట లభించిందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి వెల్లడించారు

ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా లక్షలాది మహిళలు ప్రతిరోజూ ప్రయోజనం పొందుతున్నారని, తల్లికి వందనం పథకం ద్వారా బాలికల విద్యకు భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. సానిటరీ నాప్‌కిన్స్, మహిళల ఆరోగ్య కిట్లపై జీఎస్టీ పూర్తిగా రద్దు కావడం, హ్యాండ్లూమ్ చీరలు, హ్యాండీక్రాఫ్ట్‌పై పన్ను తగ్గింపుతో మహిళా కళాకారిణులకు పెద్ద ఊరట లభిస్తుందని, మహిళా సాధికారతపైనా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్టు తెలిపారు. ఉత్పత్తి ఖర్చులు తగ్గడం వలన SMEs పోటీశక్తి పెరుగుతుందని, కొత్త పరిశ్రమలు వస్తాయని, రాష్ట్ర GDPలో 15% వృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. హార్టికల్చర్, టెక్స్టైల్ రంగాలకు మార్కెట్ లింకేజ్ కల్పించడం ద్వారా రాష్ట్రానికి రూ. 8,000 కోట్ల అదనపు ఆదాయం వస్తుందని వివరించారు. చిన్న, సూక్ష్మ పరిశ్రమలకు కూడా ఈ జీఎస్టీ సంస్కరణలు ఆశీర్వాదమని ఎమ్మెల్యే తెలిపారు. "జీఎస్టీ 2.0 రైతులు, మహిళలు, చిన్న వ్యాపారులందరికీ మేలు చేస్తోంది. ఇది రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాకుండా విజన్ 2047 లక్ష్యాలను చేరుకునే దిశగా ఒక పెద్ద అడుగు" అని

## ఆర్టీసీ ఉద్యోగుల పదోన్నతులపై త్వరితగతిన జిఓ రవాణా మంత్రి హామీ



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** ఆర్టీసీ విలీనం అనంతరం పదోన్నతులు వాయిదా పడుతూ వస్తున్న నేపథ్యంలో ప్రధానమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినప్పటికీ జిఏడిలో పెండింగులో ఉన్న జిఓను త్వరితగతిన అమలు చేయించేందుకు కృషి చేస్తానని రవాణామంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ విషయం సోమవారం ఏపిపిటిడి (ఆర్టీసి)ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి. నరసయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన వివరాల ప్రకారం, గత ఆరేళ్లుగా అసిస్టెంటు మెకానిక్ నుండి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వరకు ఉన్న పదోన్నతులు వివిధ కారణాలతో నిలిచిపోయాయి. ఈ సమస్యపై ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నిరంతరం కృషి చేస్తూ రావడంతో ఆర్టీసీ వీసీ అండ్ ఎం.డి ద్వారకా తిరుమలరావు ప్రభుత్వ అనుమతలకు పంపారు. రవాణాశాఖ మంత్రి సహకారంతో ముఖ్యమంత్రి ఆగస్టు 28న పదోన్నతులకు ఆమోదం తెలిపారు. అయితే ఇప్పటికీ జిఏడి విభాగం నుంచి జిఓ విడుదల కాకపోవడంతో సుమారు ఆరు వేల మంది ఉద్యోగులు నిరుత్సాహానికి గురవుతున్నారు. వెంటనే జిఓ కోసం ఇ.యు రాష్ట్రకమిటీ రవాణామంత్రిని కలిసి విజ్ఞప్తి చేసింది.

సోమవారం అన్నమయ్య జిల్లా రాయచోటి సమీపంలోని బోరెడ్డిగారిపల్లెలోని మంత్రివారి స్వగృహంలో యూనియన్ నాయకులు కలసి పదోన్నతులతో పాటు ప్రభుత్వ పరిధిలో ఉన్న ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలన్నింటినీ పరిష్కరించాలని లేఖ అందజేశారు.

ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్రకమిటీతో పాటు అన్నమయ్య జిల్లా గౌరవాధ్యక్షులు పి. నాగభూషణం రెడ్డి, జిల్లా కార్యదర్శి బి. చంద్రశేఖర్, జిల్లా కోశాధికారి కొండా ఈశ్వరరెడ్డి, రాయచోటి డిపో వర్కింగ్ అధ్యక్షుడు ఎ. ఆదినారాయణ, కోశాధికారి ఎం.ఆర్. రెడ్డి, రాజంపేట డిపో జాయింట్ సెక్రటరీ ఎస్. కె. వల్లి తదితరులు పాల్గొన్నారు.

## విమలస్వరూపిణి అనుగ్రహంకోసం 108వీణలతొ వీణామహొత్సవం



**తెనాలి,(జర్నలిస్ట్ ఫైల్)** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో మూలా నక్షత్ర ప్రాధాన్యతను చాటుతూ పెనుగొండ శ్రీ వాసవి పీఠం పీఠాధిపతులు శ్రీ ప్రజ్ఞానంద సరస్వతీ స్వామి స్వీయ పర్యవేక్షణలో నిర్వహించిన వీణా మహొత్సవం ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది.

శ్రీవిద్య పీఠం, శ్రీ సాలిగ్రామ మఠం సంయుక్త ఆధ్వర్యంలో, శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో, చెంచుపేటలోని పద్మావతి కళ్యాణ మండపం వేదికగా సోమవారం సాయంత్రం నిర్వహించిన వీణా మహొత్సవం ఆధ్యాంతం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది

.సరస్వతీమాతకు ప్రీతిగా 108 వీణలను, శృతిచేసి, సప్త స్వరాలను ఆలపించారు. ఈవిశేష వీణాగీతాలు భక్తులను ఆకట్టుకున్నాయి. శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి స్వామి వీణ మహొత్సవం ప్రాధాన్యతను భక్తులకు వివరించారు. సరస్వతి మాత అనుగ్రహంకోసం, 108 వీణలతొ శృతి చేసిన కార్యక్రమంలొ పాల్గొన్న భక్తులకు సరస్వతి అనుగ్రహం లభిస్తుందని అనుగ్రహ భాషన చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాలిగ్రామ మఠం చైర్మన్ నంబూరి వెంకట కృష్ణమూర్తి, పెనుగొండ వెంకటేశ్వరరావు, రావూరి సుబ్బారావు, ముద్దబత్తుని రమణయ్య, పల్లపోతు మురళి మనోహర్, కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం, గోపు రామకృష్ణ, రాజేశ్వరరావు కమిటీ సభ్యులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి సేవ చేసిన పెన్షనర్లకు అండగా ఉండాలి

విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్): "జీవితాంతం ప్రభుత్వానికి సేవ చేసి, చివరి దశలో మాకు కనీస న్యాయం చేయండి"... ఇదే పెన్షనర్ల వినతి. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను ఆంధ్రా పెన్షనర్స్ పార్టీ అధ్యక్షుడు సుబ్బరాయన్ పాలంకి, జెఏసి చైర్మన్ చి హెచ్ పురుషోత్తమ నాయుడు నేతృత్వంలోని ప్రతినిధి బృందం కలసి తమ ఆవేదనను తెలియజేశారు.

వందలాది మంది రిటైర్డ్ ఉద్యోగులు బకాయిలు అందకుండానే మరణించారని, కనీసం వారసులకు అయినా ఆ బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగులకు ఇచ్చే ప్రాధాన్యం పెన్షనర్లకు కూడా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

70, 75 సంవత్సరాలు దాటిన వారికి తగ్గించిన 3% క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ను పూర్వపు శ్లాబ్ ప్రకారం పునరుద్ధరించాలి అని కోరుతూ, "దీని వల్ల ప్రభుత్వానికి నెలకు కేవలం 10 కోట్లు మాత్రమే భారం అవుతుంది" అని లెక్కలు చూపించారు. అలాగే మెడికల్ అలవెన్స్ సీలింగ్‌ను 2 లక్షల నుంచి 5 లక్షలకు పెంచాలని సూచించారు.

ఉద్యోగ సంఘాల మాదిరిగానే "జాయింట్ పెన్షనర్స్ కౌన్సిల్" ఏర్పాటు చేయాలని, దానికి ప్రధాన కార్యదర్శినే చైర్మన్‌గా నియమించాలని ప్రతినిధులు ప్రతిపాదించారు. "దసరా కానుకగా ఒక డి.ఎ మంజూరు చేసి, తగ్గించిన పెన్షన్‌ను పునరుద్ధరించాలి" అని కోరారు.

ఈ సమావేశంలో జెఏసి సెక్రటరీ జనరల్ జి. సతీష్ కుమార్, ఆంధ్రా పెన్షనర్స్ పార్టీ ఉపాధ్యక్షుడు జి. రామస్వామి, జాయింట్ సెక్రటరీ తోట రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలను అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలి

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) :** జిల్లాలో ప్రభుత్వ కార్యక్రమాలు సక్రమంగా అమలు జరిగేలా జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా తెలిపారు.

సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశమందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తో కలసి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్, త్రాగునీరు సరఫరా, పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధుల నియంత్రణ, గ్రామ, వార్డు సచివాలయ సేవలు, హౌసింగ్ తదితర కార్యక్రమాలపై మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మండలస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాలు ధరలు తగ్గుదలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగేలా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రతి జిల్లా కార్యాలయంలో జీఎస్టీ 2.0 పై అవగాహన కోసం హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలన్నారు. వర్షకాలం నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా సురక్షితమైన తాగునీరు సరఫరాతో పాటు, పారిశుధ్యం ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ప్రతిరోజు నీటి శాంపిల్స్ పరీక్షించటంతో పాటు, క్లోరినేషన్ తరువాత మాత్రమే నీటిని సరఫరా చేయాలన్నారు. ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణ ప్రాంతాల్లో దోమలు నియంత్రణకు వెక్టార్ కంట్రోల్, అయిల్ బాల్స్, ఫాగింగ్ కు కార్యచరణ ప్రణాళిక రూపొందించి అందించాలన్నారు. సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ జీఎస్టీ 2.0 అవగాహన సమావేశాలు నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం గ్రామ స్థాయిలో, జిల్లా స్థాయిలో నిర్వహించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సేవలకు సంబంధించి తల్లికి వందనం నగదు జమ పిర్యాదులను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఆటో మిత్రలో అమోదం పొందిన దరఖాస్తుల ఈకేవైసీ నూరుశాతం తక్షణమే పూర్తి చేయాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో జరుగుతున్న వివిధ సర్వేలు నిర్దేశిత లక్ష్యాలను అధిగమించేలా ఎంపీడీవో, కమిషనర్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.

సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జడ్పీ సీఈఓ జ్యోతిబసు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి నాగేశ్వరరావు, డీఎంహెచ్ఓ డా. విజయలక్ష్మీ, జిల్లా పంచాయితీ అధికారి సాయికుమార్, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ బ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం

○ **విశ్వ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పావులూరి హనుమంతరావు**

విశ్వబ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, లేని పక్షంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరి హనుమంతరావు పేర్కొన్నారు. బ్రహ్మంగారిమఠంలోని శ్రీ విరాట్ విశ్వకర్మ భవన్ లో ఆదివారం రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సమస్యలపై ఎప్పటి నుంచో పోరాటం చేస్తున్నామని, అయినా పాలకులు పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. తెలంగాణ అడిషనల్ పోలీస్ కమిషనర్ కె. కిరణ్ కుమార్ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు ఐకమత్యంతో ముందుకు సాగితే రాజ్యాధికారంలో తమ వాటా సాధ్యమని తెలిపారు. ఏపీ విశ్వబ్రాహ్మణ అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. విశ్వబ్రాహ్మణ సంఘం లీగల్ సెల్ చైర్మన్ పేరుసోముల గురుప్రసాద్ ఆచారి మాట్లాడుతూ నంద్యాల జిల్లాకు గానీ. కొత్తగా బద్వేలు జిల్లా ఏర్పడితే దానికి గానీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జిల్లాగా పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షులు జవ్వాది కూర్మాచార్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల జనాభా కలిగిన



విశ్వబ్రాహ్మణులకు ప్రతి ఎన్నికల్లో ఒక ఎంపీ, రెండు ఎమ్మెల్యే, ఒక ఎమ్మెల్సీ సీట్లను అన్ని రాజకీయ పార్టీలు కేటాయించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ ఇ. వెంకటాచారి మాట్లాడుతూ తిరుమలలో వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం, వసతి గృహం నిర్మాణం కోసం టీటీడీ ద్వారా ఎకరం భూమి కేటాయించాలని కోరారు. విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి దువ్వూరి నరసింహాచారి మాట్లాడుతూ మంగళసూత్రం తయారీ హక్కుదారులుగా విశ్వబ్రాహ్మణ, స్వర్ణకారులకు వీలు కల్పిస్తూ అసెంబ్లీలో చట్టం చేయాలని కోరారు. విశ్వబ్రాహ్మణ సంఘం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ దార్ల పాపయ్య ఆచారి మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా విశ్వబ్రాహ్మణులకు ధామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని తెలిపారు. విశ్వబ్రాహ్మణ మహిళా సంఘం అధ్యక్షురాలు అంగలకుదిటి సుశీల మాట్లాడుతూ సామాజిక కుల గణనలో కమ్మరి, కంచరి, వడ్రంగి, శిలాశిల్పులు, స్వర్ణకారులు అని విభజించకుండా విశ్వబ్రాహ్మణ జాతి మొత్తాన్ని విశ్వబ్రాహ్మణులు లేక విశ్వకర్మలుగా నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మహిళా సంఘం గౌరవ అధ్యక్షురాలు తాళభద్ర వాసవి మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతిలో విశ్వమానవ కల్యాణ కారకులైన శ్రీ విశ్వకర్మ భగవాన్, గాయత్రీమాత, బ్రహ్మంగారి ఆలయాల నిర్మాణం, విశ్వకర్మ నాలెడ్జ్, స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు, బ్రహ్మంగారి ప్రభోదాలు, ప్రచార కార్యక్రమాల నిర్వహణ కోసం 10 ఎకరాల స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ కు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు నాగార్జున మాట్లాడుతూ అన్యాక్రాంతమైన విశ్వబ్రాహ్మణ ఆరామ క్షేత్రాలు, స్మశాన వాటికలు. దేవాలయ భూములు. ప్రముఖ వ్యాపారవేత్త తుంపాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ చేతివృత్తి దారులందరికీ విశ్వకర్మీయ కుటీర పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక రాయితులు కల్పించాలని కోరారు. మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి లక్కోజు సుజాత మాట్లాడుతూ వడ్రంగి పని చేయు వారికి 5 హెచ్ పీ మోటారు కరెంట్ వినియోగం కోసం రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధికార ప్రతినిధి వినుకొండ సుబ్బారావు మాట్లాడుతూ 45 ఏళ్లు నిండిన పంచవృత్తుల వారికి పెన్షన్ సదుపాయం కల్పించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో విశ్వబ్రాహ్మణ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్లు శ్రీనివాస ఆచారి, దశరథ ఆచారి, రంగాచారి, అప్పలస్వామి, శేషగిరి రావు, కోడూరు శేషబ్రహ్మ ఆచారి, చిలకపాటి మధుబాబు, మోడపల్లె నాగు, రామకృష్ణ ఆచారి, తిరువల్లూరు పద్మావతి, తాళాబత్తుల సాయి, తునికిపాటి శివ, వసంతవాడ ఫణీంద్ర కుమార్, ఎం. వీరాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర, జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

## మరణించిన పోలీసు కుటుంబానికి ఆర్థిక సహాయం




**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు జిల్లా ఆర్ ఏఆర్ ఏఎస్ఐ చిలకా రత్నం ఇటీవల మరణించగా, వారి కుటుంబానికి ఆర్థిక చేయూత అందించే కార్యక్రమం శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కార్పస్ ఫండ్ నుండి ఒక లక్ష రూపాయల చెక్కును గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్, రత్నం సతీమణి చిలకా కరుణకు అందజేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సేవలో ఉన్నప్పుడు మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమానికి ఎల్లప్పుడూ పోలీస్ శాఖ కట్టుబడి ఉంటుందని తెలిపారు. పోలీసుల త్యాగం ఎన్నటికీ మరువలేనిదని, వారి కుటుంబాల సంక్షేమం కోసం అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ ఏఓ అద్దంకి వెంకటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## నేడు ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు



○ సీఐఐ సదస్సులో పాల్గొననున్న సీఎం

ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్) : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు ఢిల్లీ వెళ్లనున్నారు. ఉదయం 10.15 గంటలకు విజయవాడ విమానాశ్రయం నుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12.50 గంటలకు ఆయన ఢిల్లీ చేరుకోనున్నారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐతో కలిసి నిర్వహించనున్న పెట్టుబడుల సదస్సుకు పారిశ్రామిక వేత్తలను సీఎం ఆహ్వానించనున్నారు. భాగస్వామ్య సదస్సుకు దేశ విదేశాల్లోని పెట్టుబడిదారులను ఆహ్వానించేందుకు ప్రభుత్వం రోడ్‌షోలు నిర్వహిస్తూ పారిశ్రామిక వేత్తలను ఇప్పటికే ఆహ్వానిస్తోంది. ఈ క్రమంలో ఢిల్లీలో భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో సదస్సు నిర్వహిస్తున్నారు. రేపు సాయంత్రం 04.45 గంటలకు ఐటీసీ మౌర్యలో జరిగే సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్రమంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్‌తోనూ సీఎం భేటీ కానున్నారు. రాత్రికి ఢిల్లీలోనే సీఎం బస చేయనున్నారు.

**1వ తేదీ గజపతినగరంలో పేదల సేవలో కార్యక్రమం**

అక్టోబర్ 1వ తేదీన విజయనగరం జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటిస్తారు. ఢిల్లీ నుంచి నేరుగా విశాఖపట్నం చేరుకుని అక్కడి నుంచి గజపతినగరం నియోజకవర్గం దత్తి గ్రామానికి చేరుకుంటారు. అక్కడ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 02.40 గంటలకు పార్టీ కార్యకర్తలతో సీఎం సమావేశమవుతారు. సాయంత్రం అమరావతి చేరుకుంటారు.

## ఉద్యోగులను నిరాశపరిచిన అసెంబ్లీ సమావేశాలు



○ నల్లపల్లి విజయ్ భాస్కర్

అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : ఉద్యోగుల ఆర్థిక బకాయిలపై అసెంబ్లీ సమావేశాలలో చర్చించి ఆమోదయోగ్యమైన పరిష్కారం దక్కుతుందని ఎదురుచూసిన ఉద్యోగులందరికీ అసెంబ్లీ సమావేశాలు తీవ్ర నిరాశ మిగిల్చాయని ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లపల్లి విజయభాస్కర్ ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా నల్లపల్లి విజయ్ భాస్కర్ మాట్లాడుతూ దసరా కానుకగా పెండింగ్ లో ఉన్న 4 కరువు భత్యాలల్లో కనీసం రెండు అయినా ఇస్తారని, 12వ పిఆర్సి కమిషన్ నియమించి ఉద్యోగులందరికీ ఇంటీరియం రిలీఫ్ ప్రకటిస్తారని ప్రభుత్వ ప్రకటన కోసం ఎదురు చూసిన ఉద్యోగులకు నిరాశ మిగిలిందని అన్నారు. అసెంబ్లీ లో ప్రకటించిన ఉద్యోగుల కరువుభత్యం మరియు 11 వ పిఆర్సీ బకాయిలు 12,119.77 కోట్ల రూపాయలను ఎప్పుడు చెల్లిస్తారో నిర్ణయం చెప్పకపోవడం సరైనది కాదని అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ సంక్షేమ పథకాలను ఎన్నో వొత్తిళ్లను అధిగమించి ప్రజలకు చేరవేస్తున్న ఉద్యోగుల ఆర్థిక అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. గత ప్రభుత్వం ఇవ్వాల్సిన 27000 కోట్ల ఆర్థిక బకాయిలలో ప్రస్తుత ప్రభుత్వం పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు దశల వారీగా బకాయిలు చెల్లించినప్పటికీ ఇంకా చాలా బకాయిలు అయిన గ్రాట్యూటీ, సరెండర్ లీవులు, పి.ఎఫ్, ఏపీ జి ఎల్ ఐ, మెడికల్ బిల్లులు పెండింగ్ లో ఉండడం వల్ల ఉద్యోగులు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అందరికీ ఆమోదయోగ్యం అయిన పెన్షన్ పథకం అమలు చేస్తామని చెప్పి ఇప్పటివరకు పాత పెన్షన్ అమలు పై నిర్ణయం ప్రకటించక పోవడం వల్ల ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. రిఫరెన్స్ ఆసుపత్రులు ప్యాకేజి రేట్లు సరిగ్గా లేవని ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ ఉన్నప్పటికీ వైద్యం అందడం లేదని అన్నారు. సమగ్ర శిక్ష లో పనిచేసే ఉద్యోగులకు ఒకటిన్నర నెల జీతం పెండింగ్ లో ఉండడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చాలీ చాలని జీతాలతో పని చేస్తున్న కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు అమలు చేయక పోవడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారని వీళ్లందరికీ సంక్షేమ పథకాలు అమలు అమలు చేసేలా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## వికటించిన సర్జరీ..
## విగత జీవిగా మారిన యువకుడు

- ○ గుంటూరు రావూస్ హాస్పటల్లో దారుణం
- ○ డాక్టర్ల నిర్లక్ష్యమే మా బిడ్డ ప్రాణం తీసింది
- ○ మృతుడి తల్లి ఆరోపణ

ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్టు ఫైల్) : గుంటూరు కొత్తపేట రావుస్ ఆసుపత్రిలో జరిగిన దారుణం పెద్ద చర్చ నియాంశంగా మారింది. ఈ సంఘటన సోమవారం జరిగింది.

భుజం నొప్పితో ఆసుపత్రికి వెళ్లిన యువకుడు,మెడ సర్జరీ తర్వాత ప్రాణాలు కోల్పోయాడని బాధితుడి తల్లి పద్మావతి ఆరోపించారు . వైద్య నిర్లక్ష్యమే కారణమని ఆమె వాపోయారు. తన కుమారుడు బ్రహ్మానందరెడ్డి వయసు 35 సంవత్సరాలు అతని మృతికి డాక్టర్ రావు మోహన్ కారణమని పద్మావతి కన్నీటి పర్యంతమయారు.

గుంటూరు కొత్తపేట రావుస్ ఆసుపత్రిలో విషాదం చోటు చేసుకుంది.

డాక్టర్ మోహన్ రావు చేసిన సర్జరీ వల్లే తన కుమారుడు మృతి చెందాడని బాధితురాలు పద్మావతి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భుజం నొప్పితో ఆసుపత్రికి తీసుకెళ్లగా,డాక్టర్ మెడకు సర్జరీ చేశాడని ఆమె ఆరోపించారు. సర్జరీ పేరుతో ముందుగానే రూ6 లక్షలు వసూలు చేశారని తెలిపారు. మొత్తం రూ35 లక్షలు ఖర్చు చేశామన్నారు. ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేసినా.,చివరికి తన కుమారుడి ప్రాణాలు పోయాయని కన్నీటితో విలవిలలాడారు..సర్జరీని 12 గంటలపాటు చేసి విజయవంతమైందని డాక్టర్ చెప్పారని,కానీ ఆ తర్వాత తీవ్రమైన వాంతులు %-% విరేచనాలు వచ్చినా పట్టించుకోలేదని పద్మావతి వాపోయారు"హైదరాబాద్‌కి తీసుకెళ్తామన్నా డాక్టర్ అనుమతించలేదన్నారు. చివరికి మా బిడ్డ చనిపోయాడు" అని కన్నీరు మున్నీరుగా ఆమె విలపించారు. డీఎస్పీ అబ్దుల్ అజీజ్ ను కలిసిన బాధితురాలు పద్మావతి,కలెక్టర్ ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు./డాక్టర్ మోహన్ రావు పై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. డాక్టర్ మోహన్ రావు నా జీవితంలో కడుపుకోత మిగిల్చారు. మా బిడ్డ ఆత్మశాంతి కోసం చివరిదాకా పోరాడతా.. మెడికల్ కౌన్సిల్ అధికారులను కలుస్తా" అని పద్మావతి ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి సత్యకుమార్ ను కూడా కలిసి న్యాయం కోసం పోరాటం చేస్తామని పద్మావతి స్పష్టం చేశారు.

## దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం దంపతులు

○ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దుర్గమ్మను కోరాను : సీఎం చంద్రబాబు



విజయవాడ, (జర్నలిస్ట్ ఫైల్) : ఇంద్రకీలాద్రిని అభివృద్ధి చేసి భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూలానక్షత్రం సందర్భంగా సోమవారం ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను సీఎం దంపతులు దర్శించుకున్నారు. చంద్రబాబు ఆలయానికి చేరుకోగానే మంత్రులు ఆనం రాంనారాయణ రెడ్డి, కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని చిన్ని, జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, దేవదాయ శాఖ కమిషనర్, దేవాలయ పాలక మండలి ఛైర్మన్, ఈవో, ఆలయ కమిటీ సభ్యులతో పాటు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబుకు వేద పండితులు పరివట్టం చుట్టారు. ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. దర్శానానంతరం ముఖ్యమంత్రి దంపతులకు వేద పండితులు వేదాశీర్వచనమిచ్చి. తీర్థ ప్రసాదాలు అందించారు. సీఎంకు అమ్మవారి చిత్రపటాన్ని మంత్రి ఆనం అందించారు.

**ప్రజలు ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలి**

దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలకు సేవలందిస్తున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. 'ప్రభుత్వం తరపున దుర్గమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నాను. రాష్ట్ర ప్రజలకు సుఖసంతోషాలు అందించాలని కోరుకున్నాను. దుర్గమ్మ దయతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది.. ప్రాజెక్టులన్నీ జలకళతో ఉన్నాయి. ప్రజలంతా ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలి...రాష్ట్ర సంపద పెరగాలి. నవరాత్రుల సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు దుర్గమ్మను దర్శించుకుంటున్నారు. ఇవాళ ఒక్క రోజే 1.20 లక్షల మంది అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశాం. పవిత్రతను కాపాడుతూ ఎక్కువ మందికి దర్శన భాగ్యం కల్పించేలా ఏర్పాట్లు చేశాం. ప్రసాదంలో నాణ్యత పెంచాం, వీఐపీ దర్శనాలను క్రమబద్ధీకరించాం. ఎక్కువ సమయం సాధారణ భక్తులకే కేటాయించాం." అని సీఎం చెప్పారు.

**ఘనంగా పుష్కరాల నిర్వహణ**

"దుర్గమ్మ ఆశీస్సులతో ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోంది. ప్రజలకు సేవ చేస్తున్న కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలను దుర్గమ్మ ఆశీం-ర్వదించాలని కోరుకున్నాను. 2014-19 మధ్య కాలంలోనే దుర్గగుడి అభివృద్ధికి చర్యలు తీసుకున్నాం. నేడు మళ్లీ అభివృద్ధి పనులు చేస్తున్నాం. ఒకేసారి 1,500 మందికి సరిపడేలా రూ. 26 కోట్లతో అన్నప్రసాద భవనం నిర్మిస్తున్నాం. ఆరు నెలల్లో దీన్ని అందుబాటులోకి తెస్తాం. రూ. 27 కోట్లతో కొత్త ప్రసాదం తయారీ కేంద్రాన్ని మూడు నెలల్లో పూర్తి చేస్తాం. రూ. 5 కోట్లతో పూజా మండపం, దాతల సహకారంతో యాగశాల నిర్మిస్తాం. రూ. 14 కోట్లతో ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ వంటి వాటిని ఐదు నెలల్లో పూర్తి చేస్తాం. 2027 గోదావరి, 2028 కృష్ణా పుష్కరాలు కూడా ఘనంగా నిర్వహిస్తాం. ప్రభుత్వం చేసే మంచి పనులకు దుర్గమ్మ దీవెనలు ఉండాలి. దసరా సందర్భంగా విజయవాడ ఉత్సవ్ నిర్వహిస్తున్నాం. దసరా అంటే విజయవాడ గుర్తుకు వచ్చేలా కార్యక్రమాలు చేపట్టాం. తిరుమల కొండపై ఉన్నంత స్థలం..ఇంద్రకీలాద్రిపై లేదు. విజయవాడ నగరంలోనే వసతి ఏర్పాటు చేసుకోవాలి. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నాం. ఆదాయం లేని దేవాలయాలకు ప్రభుత్వం నిధులు ఇస్తోంది' అని ముఖ్యమంత్రి వివరించారు.

## మేము నిన్ను చూసి గర్విస్తున్నాము తిలక్: సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : దుబాయ్ వేదికగా నిన్న రాత్రి జరిగిన ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్ భారత్ విజయం సాధించింది. దీంతో 9వ ఆసియా కప్ టైటిల్ ను భారత్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ మ్యాచ్ విజయంలో తెలుగు కుర్రాడు తిలక్ వర్మ కీలక పాత్ర పోషించాడు. కేవలం 20 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయిన సమయంలో క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ.. తన భయం లేని షాట్లతో పాక్ భౌలర్లకు చుక్కలు చూపించాడు. ఫోర్లు, సిక్సర్లు బాదుతూ.. ఉత్కంఠ పోరులో భారత జట్టుకు తిలక్ వర్మ విజయాన్ని అందించారు.

దీంతో అతనిపై క్రికెట్ అభిమానులతో పాటు ప్రముఖులు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. అందులో.. "ఎంతటి స్టార్! మన తెలుగు కుర్రాడు తిలక్ వర్మ మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌తో పిచ్ ని పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకున్నాడు. భారత్ ని విజయపథంలో నడిపించాడు! ఒత్తిడిలోనూ అతని ప్రశాంతత, ప్రతిభ స్ఫూర్తిదాయకం. ఈ

## అక్టోబర్ 7న విజయవాడలో ఫ్యాప్టో ధర్నాను విజయవంతం చేయండి



కర్నూలు జిల్లా (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్రంలోని ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలపై ప్రభుత్వ మొండివైఖరికి నిరసనగా అక్టోబర్ 7వ తేదీన విజయవాడ ధర్నా చౌక్ నందు వేలాది మంది ఉపాధ్యాయులతో నిర్వహిస్తున్న ధర్నాను విజయవంతం చేయాలని ఫ్యాప్టో రాష్ట్ర పరిశీలకులు కాకి ప్రకాష్ రావు కర్నూలు జిల్లాలోని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు విజయవాడలో చేపట్టబోయే ధర్నాను విజయవంతం చేయుటకు సన్నాహక సమావేశం కర్నూలు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఆర్ సేవా లాల్ నాయక్ అధ్యక్షతన ఎస్టియు భవన్ నందు జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఫ్యాప్టో రాష్ట్ర కో చైర్మన్ మరియు కర్నూలు జిల్లా పరిశీలకులుకాకి ప్రకాష్ రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాల నుండి తప్పించడం, అధికారంలోకి వచ్చిన వెంటనే మెరుగైన పిఆర్సి, మధ్యంతర భృతి మంజూరు, సి.పి.ఎస్ స్థానంలో మెరుగైన పెన్షన్ విధానం, ఆర్థిక బకాయిల చెల్లింపు, పెన్షనర్లకు కార్పొరేషన్ ఏర్పాటు వంటి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 16 నెలలు పూర్తయినా ఏ ఒక్క హామీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని తెలిపారు. ఉద్యోగులకు స్నేహ పూరిత ప్రభుత్వం అని చెబుతూనే రాష్ట్రంలోని 12 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన ఏ ఒక్క సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించిన పరిస్థితి కానీ, చర్చించిన పరిస్థితి కానీ లేదన్నారు. ప్రభుత్వ పథకాలను, నిర్ణయాలను విజయవంతంగా అమలు చేస్తున్న ఉద్యోగులకు సంబంధించిన సమస్యల పరిష్కారం, సంక్షేమం మాత్రం ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు చెల్లించవలసిన దాదాపు 30 వేల కోట్ల ఆర్థిక బకాయిల చెల్లింపు పై ప్రభుత్వం రోడ్ మ్యాప్ ప్రకటించాలని కోరినప్పటికీ ఇంతవరకు స్పందన లేదన్నారు. సిపిఎస్ ఉద్యోగులకు మెరుగైన పెన్షన్ విధానం అమలు చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ఇంతవరకు చర్చించిన పరిస్థితి లేదన్నారు. 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలుకు సంబంధించిన దస్త్రం ఆర్థిక శాఖలో గత నాలుగు సంవత్సరాలుగా మూలుగుతుందన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు చెల్లించవలసిన గ్రాట్యూటీ, కమ్యూటేషన్, ఈ.ఎల్ ఎన్కాష్మెంట్, అంత్యక్రియల ఖర్చులు తదితర పెన్షన్ సౌలభ్యాలను కూడా చెల్లించక పోవడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతుందన్నారు. ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలన్న డిమాండ్ చేయవలసిన పరిస్థితిని ప్రభుత్వం అర్థం చేసుకొని తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు ప్రతి సంవత్సరము 180 కోట్ల రూపాయలు హెల్త్ కార్డుల అమలు కొరకు చెల్లిస్తున్నప్పటికీ హెల్త్ కార్డు పై వైద్యానికి ఏ హాస్పిటల్లో అంగీకరించడం లేదన్నారు. ప్లస్ టు పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. వెంటనే ప్లస్ టూ పాఠశాలల్లో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

అలాగే పురపాలక ఉపాధ్యాయులకు జిపిఎఫ్ సౌకర్యము, అర్బన్ ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలని కోరారు. గురుకుల, ఆదర్శ,1998,2008 డీఎస్సీ ఎంటీఎస్ టీచర్ల పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయులతో వెట్టి చాకిరీ చేయించుకుంటూ కనీస వేతన స్కేల్ కూడా అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వెంటనే ఎంటీఎస్ ను అమలు చేయాలని కోరారు. ఫ్యాప్టో జిల్లా చైర్మన్ సేవా లాల్ నాయక్ మాట్లాడుతూ కారుణ్య నియామకాలలో జాప్యం వలన మరణించిన ఉద్యోగుల వారసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అంతర్ జిల్లా బదిలీలలో స్పౌజ్ క్యాటగిరీ కింద దరఖాస్తు చేసుకున్న వారందరికీ బదిలీ అవకాశం కల్పించాలని కోరారు. ఏకీకృత సర్వీస్ రూల్స్, జేఎల్ పదోన్నతుల సమస్యపై ప్రభుత్వం చిత్తశుద్ధి కనపరచకపోవడంతో మూడు దశాబ్దాలుగా కోర్టుల చుట్టూ తిరగవలసి వస్తోందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధ్యాయ సంఘాలతో విద్యా రంగ, ఆర్థిక సమస్యలపై చర్చించి పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. సమావేశంలో సెక్రటరీ జనరల్ భాస్కర్ మాట్లాడుతూ గతం లో కర్నూలు జిల్లా ఫ్యాప్టో ఇచ్చిన లేఖ పై స్పందించిన కడప ఆర్ జె డి శామ్యూల్ గారికి ధన్యవాదములు తెలిపారు.

అలాగే కర్నూలు జిల్లా విద్యాధికారి జిల్లా లోని విద్యా శాఖ సమస్య ల పై ఫ్యాప్టో సభ్య సంఘాల తో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని అదే విషయం ను నేడు లేఖ ద్వారా జిల్లా విద్యాధికారికి లేఖ ద్వారా ప్రాతినిధ్యం చేయడం జరిగింది అని చెప్పారు. కార్యవర్గ సభ్యులు రవి కుమార్ (యు టి ఎఫ్), నవీన్ పాటిల్ (యు టి ఎఫ్), గోకారి (ఎస్ టి యు), జనార్దన్ (ఎస్ టి యు), రంగన్న (ఎ పి టి ఎఫ్ 257), ఇస్మాయిల్ (ఎ పి టి ఎఫ్ 1938) ,మరియానందం(ఎ పి టి ఎఫ్ 1938), మధుసూదన్ రెడ్డి (ఆప్టా) హుస్సేన్ (ప్రధానోపాధ్యాయ సంఘం), రోషన్న (డి టి ఎఫ్), నందీశ్వరుడు (బి టి ఎ) శేఖర్ (పి ఈ టి అసోసియేషన్), వెంకటేశ్ (ఎస్ టి టి ఎఫ్)తదితరులు అక్టోబరు 7 వ తేదీన విజయవాడ లో జరిగే ఫ్యాప్టో ధర్నా కార్యక్రమం నకు కర్నూలు జిల్లా నుండి పెద్ద ఎత్తున కదలి వెళ్ళాలి అని సంయుక్తంగా జిల్లా ఉపాధ్యాయులకు పిలుపు ను ఇచ్చారు.

## మా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి: 'ఎల్జీ కెం'కు మంత్రుల ఆహ్వానం

- ○ రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం సియోల్ లో పర్యటన
- ○ ఏపీ-సౌత్ కొరియా బిజినెస్ ఫోరం పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో పాల్గొన్న మంత్రులు
- ○ నవంబర్ లో జరిగే పార్టనర్ షిప్ సమ్మిట్ కు దక్షిణ కొరియా కంపెనీలకు ఆహ్వానం
- ○ సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో పెట్టుబడులకు కల్పిస్తున్న అవకాశాలను వివరించిన మంత్రులు
- ○ దక్షిణ కొరియాలోని ఇండియన్ ఎంబసీ అధికారులు, ఏపీఈడీబీ అధికారులతో కలిసి పర్యటన



అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) : నవంబర్ లో విశాఖపట్నంలో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సుకు దక్షిణ కొరియా పెట్టుబడిదారులను ఆహ్వానించారు మంత్రులు నారాయణ,బీసీ జనార్ధన్ రెడ్డి. రాష్ట్రానికి పెట్టుబడుల సాధన,సుస్థిర నగరాల నిర్మాణం అధ్యయం కొరకు ఏపీ ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు ఆధ్వర్యంలో ఉన్నతాధికారులతో కలిసి మంత్రులు సియోల్ లో పర్యటిస్తున్నారు. రెండో రోజు పర్యటనలో వరుస సమావేశాలు,బిజినెస్ రోడ్ షోల తో బిజీగా గడిపారు. అక్కడి పలు అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో పెట్టుబడులకు కల్పిస్తున్న అవకాశాలను దక్షిణ కొరియా పెట్టుబడిదారులకు వివరించారు. నవంబర్ లో విశాఖపట్నంలో జరిగే పెట్టుబడుల సదస్సుకు దక్షిణ కొరియా పెట్టుబడిదారులను ఆహ్వానించారు. రెండో రోజు ఉదయం సియోల్ లో ఇండియన్ ఎంబసీ అధికారులతో మంత్రులు, అధికారులు సమావేశమయ్యారు. ఇండియన్ ఎంబసీ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ నిషన్ కాంత్ సింగ్, ఈఓఐ ఫస్ట్ సెక్రటరీ సంజనా ఆర్యతో సమావేశమై ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. సింగిల్ విండో విధానం ద్వారా ఏపీలో పెట్టుబడిదారులకు కల్పిస్తున్న విధానాలను వివరించారు... ఆ తర్వాత దక్షిణ కొరియాలో అతి పెద్ద ఫార్మా కంపెనీగా, ప్రపంచంలో 9 వ అతిపెద్ద కెమికల్ కంపెనీగా ఉన్న ఎల్జీ కెమికల్స్ హెడ్ క్వార్టర్స్ లో ఆ కంపెనీ ఛైర్మన్ షిన్, ఇతర డైరెక్టర్లతో సమావేశమయ్యారు.

రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూల వాతావరణం.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి అంశాలను ఎల్జి ప్రతినిధులకు వివరించారు...సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెట్టుబడిదారులకు ఇస్తున్న అవకాశాలను వివరించారు. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా.. నవంబర్ 14,15 తేదీల్లో విశాఖ వేదికగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సుకు ఎల్జీ సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆ తర్వాత ఎల్.ఎస్ గ్రూప్ ప్రతినిధులతో మంత్రులు భేటీ అయ్యారు. దక్షిణ కొరియాలో ఎలక్ట్రానిక్స్, ఎనర్జీ సెక్టార్, కేబుల్స్ తయారీ రంగంలో అతి పెద్ద కంపెనీగా ఉన్న ఎల్.ఎస్ గ్రూప్ ప్రతినిధులను ఏపీకి ఆహ్వానించారు మంత్రులు.

మధ్యాహ్నం సియోల్ లో షూల్స్ కంపెనీ చైర్మన్ చెవోంగ్ లీ తో మంత్రులు సమావేశమయ్యారు. మెడికల్, స్మార్ట్ షూ ఉత్పత్తిలో ప్రపంచంలో అగ్రగామి సంస్థగా ఉన్న షూల్స్ కంపెనీ ప్రతినిధులను నవంబర్ 14,15 తేదీల్లో విశాఖ వేదికగా నిర్వహించనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సుకు ఆహ్వానించారు.. మెడికల్ చిప్ లతో కూడిన షూ సోల్, వాకింగ్ చేయడం ద్వారా విద్యుత్తు ఉత్పత్తి చేసే షూ, డయాబెటీస్, ఆర్థరైటిస్ రోగులకు ఉపశమనం కలిగించే పలు రకాల ఉత్పత్తులు తయారు చేయడంలో విశేష అనుభవం ఉన్న షూల్స్ సంస్థ ఏపీలో ఏర్పాటుపై చర్చించారు. సోమవారం సాయంత్రం సియోల్ లో ఏపీ ఈడీబీ ఆధ్వర్యంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ - సౌత్ కొరియా బిజినెస్ ఫోరం పార్ట్నర్ షిప్ సమ్మిట్ రోడ్ షో కార్యక్రమంలో మంత్రులు పాల్గొన్నారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను సౌత్ కొరియా పెట్టుబడిదారులకు వివరించారు.. గతేడాది కాలంలో ఏపీలో 156 ప్రాజెక్టుల ద్వారా 10 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను సాధించడంతోపాటు దాదాపు 8 లక్షల కొత్త ఉద్యోగాలను సృష్టించిన విషయాన్ని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులకు గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ ఉందన్న విషయాన్ని వివరించారు. సుదీర్ఘ తీరప్రాంతంతో పాటు రాష్ట్రంలో పోర్టుల ద్వారా సరుకు రవాణా, ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుల ద్వారా గ్లోబల్ కనెక్టవిటీ, పారిశ్రామిక కారిడార్లు, పరిశ్రమలకు ల్యాండ్ బ్యాంక్ వంటి అంశాలను వివరించారు. సింగిల్ విండో క్లియరెన్స్ విధానం ద్వారా త్వరితగతిన అనుమతులు ఇస్తూ.. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పెట్టుబడిదారులు పారదర్శకంగా, సమర్థవంతంగా ఫ్యూచర్ రెడీ బిజినెస్ ఎన్విరాన్మెంట్ అందించే ప్రయత్నం చేస్తున్నట్లు మంత్రులు వివరించారు.. రోడ్ షోలో పెద్ద ఎత్తున పాల్గొన్న దక్షిణ కొరియా పెట్టుడిదారులను విశాఖ భాగస్వామ్య సదస్సుకు మంత్రులు ఆహ్వానించారుఆ తర్వాత ప్రపంచంలోని అతిపెద్ద డీ.ఆర్.ఏ.ఎం చిప్‌లు, ఎన్.ఏ.ఎన్.డీ ఫ్లాష్ మెమరీ చిప్‌ల సరఫరాదారుల్లో ఒకటైన ఎస్.కే.హైనీక్స్ సెమికండక్టర్ కంపెనీ ప్రతినిధులతో మంత్రులు భేటీ అయ్యారు.. రాత్రి దక్షిణ కొరియాలో ఉన్న ప్రఖ్యాత టూరిస్ట్ ప్లేస్ లలో ఒకటిగా ఉన్న ఎన్ టవర్ ను మంత్రులు సందర్శించారు. 1971లో నిర్మించిన దక్షిణ కొరియా మొదటి రేడియో అండ్ టీవీ టవర్ ను పర్యాటక ప్రాంతంగా మార్చారు. సముద్ర మట్టం నుంచి 1500 అడుగుల ఎత్తులో సియోల్ కు ల్యాండ్ మార్క్ గా నిలిచిన టవర్ నిర్మాణం, టూరిస్ట్ లను ఆకట్టుకోవడానికి చేసిన ఏర్పాట్లను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## సిపిఎస్ ఉద్యోగులందరికీ 14 శాతం పెంపు అమలు చేయాలి

విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్) :రాష్ట్ర ప్రభుత్వ తాజా నిర్ణయంపై ఏపీ సిపిఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. కేవలం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకే సిపిఎస్ కాంట్రిబ్యూషన్ 10 శాతం నుండి 14 శాతానికి పెంచుతూ విడుదల చేసిన జీవో ఆర్‌టి నెం.1793, తేదీ 28-09-2025 ను సిపిఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది.

ఆ సంఘం అధ్యక్షులు కే సతీష్, ప్రధాన కార్యదర్శి సిఎం దాస్ మాట్లాడుతూ, "ఒకే రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగులను వర్గీకరించి కొందరికి మాత్రమే ప్రయోజనం కల్పించడం రాజ్యాంగ విరుద్ధం. ఐఏఎస్‌లు ఉద్యోగులే, మేము ఉద్యోగులు కాదా? ప్రభుత్వ పనులు మేము చేయడంలేదా? ఐఏఎస్, ఐపీఎస్‌లకే ప్రత్యేక ప్రాధాన్యం ఎందుకు చూపుతున్నారు?" అని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కోరుకొండ సతీష్, ప్రధాన కార్యదర్శి సీఎం దాస్ ప్రశ్నించారు.

2019, జనవరి 1న కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ నెం. 1/3/2016-%ా=% ను ఆధారంగా చేసుకొని ఐఏఎస్‌లకే పెంపు అమలు చేయడం అన్యాయం అని పేర్కొన్నారు. గతంలో కూడా జీవో 1338ను వ్యతిరేకిస్తూ రాష్ట్రంలోని అన్ని సిపిఎస్ ఉద్యోగులకూ 14 శాతం పెంచాలని డిమాండ్ చేసినా, ప్రభుత్వం వినిపించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

"ముగ్గురు ఐఏఎస్‌లకు సెంట్రల్ మెమో 57 వర్తింపజేసి వారిని పాత పెన్షన్‌లోకి పంపించారు. కానీ రాష్ట్రంలో ఉన్న 11 వేల మంది సిపిఎస్ ఉద్యోగులకు మాత్రం అది అమలు చేయలేదు. ఇదెంత న్యాయం?" అని ప్రశ్నించారు.

"తక్షణమే రాష్ట్రంలోని అన్ని సిపిఎస్ ఉద్యోగులకు కూడా 2019 ఏప్రిల్ 1 నుండి 14 శాతం కాంట్రిబ్యూషన్ పెంచాలి.

అలాగే మెమో 57 పరిధిలోకి వచ్చే ఉపాధ్యాయులు, ఉద్యోగులందరికీ పాత పెన్షన్ అమలు చేయాలి" అని వారు డిమాండ్ చేశారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467